




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 250 | ది. 11-12-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్

- పాలనలో మరింతగా సాంకేతికత వినియోగం
- విభాగాల వారీగా రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు
- ఆర్టీజీఎస్‌కు మొత్తం పర్యవేక్షణ బాధ్యతలు అప్పగింత
- మరో వెయ్యి సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు
- జనవరి 1న జనన-మరణాల నమోదుకు నూతన పోర్టల్
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** సమర్ధవంతమైన పాలన అందించేలా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని, రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీకృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని చెప్పారు. మొదటగా ప్రతిశాఖలో సమాచార సేకరణ జరగాలని, తర్వాత ఆ సమాచారాన్ని సమీకృతం చేసుకోవాలని.. అంతిమంగా 'వాట్సప్ గవర్నెన్స్' ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎంవోతో సహా ఆర్టీజీఎస్‌కు చెందిన అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**వాట్సప్ వేదికగా సరికొత్త వ్యవస్థ :** కుల ధృవీకరణ దగ్గర నుంచి ఆదాయ ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాలను పొందేందుకు వాట్సప్‌ను వేదిక చేసుకునేలా వ్యవస్థను రూపొందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు. వినతుల పరిష్కార విధానం, ప్రజల సంతృప్తి స్థాయి కూడా ఆర్టీజీఎస్ పరిశీలించాలని అన్నారు.

**విజువల్స్ ఇంటిగ్రేషన్ :** డ్రోన్లు, సీసీ కెమేరాలు, శాటిలైట్లు, ఐవోటీ డివైజ్‌ల ద్వారా సేకరిస్తున్న విజువల్స్‌ను కూడా సమీకృతం చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇటీవల గూగుల్ మ్యాప్‌ల ద్వారా గుర్తించిన గంజాయి తోటలను డ్రోన్ల సాయంతో ధృవీకరించుకోవడం జరిగిందని.. అలాగే రానున్న రోజుల్లో పంట తెగుళ్లను గుర్తించి, రైతులను అప్రమత్తం చేసేందుకు డ్రోన్లు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే రాష్ట్రంలోని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించేందుకు డ్రోన్ల ద్వారా ప్రమాద స్థలాలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

**ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి :** రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఐవీఆర్ఎస్ ద్వారా చేపట్టిన అభిప్రాయ సేకరణలో నాణ్యతకు తగ్గ ధర, 48 గంటల్లో డబ్బులు జమ చేయడం, రవాణా సౌకర్యం, గోనె సంచుల లభ్యతపై 90 శాతానికి పైగా రైతులు తమ సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. సంతృప్తి స్థాయి తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగ్గా సేవలు అందించ వచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ఒకవేళ ఎక్కడైనా అసంతృప్తి ఉంటే..ఎందుకు వ్యక్తమవుతోందనే దానిని పరిశీలించి తక్షణం ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచార ప్రామాణికతను విశ్లేషించి, అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**95 శాతం దాటిన హౌస్‌హోల్డ్ ట్యాగింగ్ :** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్ చివరి దశకు వచ్చిందని, ఇప్పటికే 95 శాతం కుటుంబాల జియో ట్యాగింగ్ పూర్తిచేశామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ట్యాగింగ్ సక్రమంగా జరిగిందా, లేదా అనేది సరిచూసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**రూ.20 కోట్లతో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలు :** ఆధార్ సంబంధిత సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన మరో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు సంబంధించిన రూ.20 కోట్ల నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి అనుమతిచ్చారు. వీలైనంగా త్వరగా గ్రామ %-% వార్డు సచివాలయాల్లో వెయ్యి ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

**ప్రత్యేక పోర్టల్ నందు భారీ ప్రాజెక్టుల ప్రగతి :** రాష్ట్రంలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒకే పోర్టల్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్డేట్ చేయాలని చెప్పారు.

**జనన-మరణ ధృవ పత్రాలకు కొత్త పోర్టల్ :** రాష్ట్రంలో జనన %-% మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. పంచాయతీ రాజ్ %-% పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఈ పోర్టల్ కొనసాగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# ఈ పార్లమెంటు సమావేశాల్లోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు

- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే జమిలి బిల్లును ప్రవేశపెట్టే యోచనలో ఎన్డీఏ సర్కార్
- జమిలిపై రాజకీయ పార్టీల్లో భిన్నాభిప్రాయాలు
- బిల్లు వీగిపోతుందంటున్న కాంగ్రెస్



**న్యూఢిల్లీ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికల (వన్ నేషన్ - వన్ ఎలక్షన్) బిల్లును ప్రవేశపెట్టే యోచనలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది. దేశ వ్యాప్తంగా ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని మోదీ సర్కార్ ఎప్పటి నుంచో ఆలోచన చేస్తోంది. దీనిపై ఎన్డీఏ 2లోనే మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ వేసింది. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించిన కమిటీ నివేదికను కేంద్రానికి పంపింది. దీనిపై ఇటీవలే జరిగిన కేంద్ర కేబినెట్‌లో ఆమోదముద్ర వేసింది. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఆ దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్న వేళ దీనిపై ఏకాభిప్రాయం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించడమే తరువాయి. అయితే జమిలి ఎన్నికలకు సంబంధించి బిల్లు ఆమోదం పొందాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఈ బిల్లు ఆమోదం పొందాలంటే ప్రభుత్వానికి పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజార్టీ అవసరం ఉంటుంది. 245 సీట్లు ఉన్న రాజ్యసభలో ఎన్డీఏకి 112 సీట్లు ఉన్నాయి. ప్రతిపక్షానికి 85 సీట్లు ఉన్నాయి. మూడింట రెండు వంతుల మెజార్టీ సాధించడానికి ప్రభుత్వానికి కనీసం 164 సీట్లు అవసరం. అలాగే లోక్ సభలోని 545 సీట్లలో 292 స్థానాల్లో ఎన్డీఏ అభ్యర్థులు ఉన్నారు. మూడింట రెండు వంతుల మెజార్టీ అంటే 364 మంది సభ్యుల మద్దతు అవసరం. ఈ కారణంగా బిల్లు ఆమోదం పొందడం కష్టసాధ్యమే అవుతుంది. దీంతో విస్తృత సంప్రదింపులకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లును సిఫార్సు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జేపీసీ సంప్రదింపులు జరపడంతో పాటు అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అయితే జమిలి ఎన్నికలను బీఎస్పీ అధినేత్రి మాయావతి స్వాగతిస్తుండగా, ఇండియా కూటమి పార్టీలు మాత్రం జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. జమిలి బిల్లును ఆమోదించేందుకు బీజేపీకి అంత బలం లేదని, కచ్చితంగా బిల్లు వీగిపోతుందని కాంగ్రెస్ పేర్కొంటోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బిల్లు ప్రవేశపెడితే ఏమి జరుగుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మూడు రాజ్యసభ ఎంపి సీట్లకు ముగ్గురే అభ్యర్థుల నామినేషన్లు దాఖలు







**అమరావతి,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభలో ఖాళీ అయిన మూడు ఎంపి స్థానాల భర్తీకి సంబంధించి టిడిపి అభ్యర్థులుగా బీద మస్తాన్ రావు, సానా సతీష్ బాబు, బిజెపి తరుపున ఆర్.కృష్ణయ్య నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం అసెంబ్లీ భవనంలో రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణి వద్ద రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా వారు నామినేషన్లను దాఖలు చేశారు. మూడు రాజ్యసభ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులే నామినేషన్ల దాఖలు చేయడంతో నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణల గడువు అనంతరం వారి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఈ నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు తరపున ఆయా పార్టీల ప్రతినిధులుగా రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్,కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కె.అచ్చన్నాయుడు, పి.నారాయణ,పలువురు ఎంఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల భద్రత, సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

- ప్యాక్టరీల్లో ప్రమాదాల నివారణకు వసుధా మిశ్రా కమిటీ ఏర్పాటు
- 10-15 రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక.. తక్షణమే తగిన చర్యలు
- పరిశ్రమల భద్రతా ప్రమాణాల విషయంలో కఠినంగా ఉంటాం
- చట్ట ప్రకారం కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తాం
- ఈఎస్ఐ ఆస్పత్రుల్లో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ
- రాష్ట్ర కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్



**అమరావతి, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు, సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని రాష్ట్ర కార్మిక, ప్యాక్టరీలు, బాయిలర్స్ మరియు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా వసుధా మిశ్రా కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలను పరిశీలించి, ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక అందజేసే అవకాశముందని, అది అందిన వెంటనే తగు చర్యలు చేపడతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో కార్మికశాఖపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ మందుకువెళ్లడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 96 డిస్పెన్సరీలు, 4 ప్రాంతీయ ఆస్పత్రులు, 4 డయాగ్నస్టిక్ సెంటర్లు ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యలమంచిలి, గుణదలలో ఈఎస్ఐ ఆస్పత్రులను ప్రారంభించామన్నారు. అదేవిధంగా రాజధాని అమరావతిలో 150 మరియు 500 పడకల ఆస్పత్రికి, కర్నూలు, నెల్లూరు తదితర ప్రాంతాల్లో ఈఎస్ఐ ఆస్పత్రుల ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందన్నారు. త్వరలోనే ఇవి అన్నీ కార్యరూపం దాల్చేలా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఈఎస్ఐ ఆస్పత్రులను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ ఆసుపత్రుల నిర్వహణకు కేంద్రం నుండి ఏడాదికి దాదాపు రూ.400 కోట్లు వరకూ నిధులు వస్తాయని, అయితే వాటిలో రూ.1.60 కోట్లను మాత్రమే వినియోగించుకుని, మిగిలిన సొమ్మును గతంలో వెనక్కు పంపివేయడం జరిగిందన్నారు. ఈ విధంగా గత ఐదేళ్లలో దాదాపు రూ.610 కోట్లు వెనక్కు వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో ఈఎస్ఐ ఆసుపత్రుల్లో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ చేయిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈఎస్ఐ ఆస్పత్రులను అన్నింటినీ గాడినపెట్టే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సేఫ్టీ ఆడిటింగ్ ఏజెన్సీలు కలెక్షన్ ఏజెన్సీలుగా మారిపోయాయన్నారు. ప్యాక్టరీలపై తప్పుడు కేసులు పెట్టి వారి నుండి పెద్ద ఎత్తున డబ్బులు గుంజుకునే ప్రయత్నం చేశారన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఎసెన్షియా ప్రమాదంలో 15 మంది చనిపోయారన్నారు. అటు వంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకై ప్యాక్టరీల్లో పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా కర్మాగార, భవన నిర్మాణ కార్మికులకు అన్నివిధాలుగా సహకారం అందేలా చూస్తామని, వారికి చట్టప్రకారం అందాల్సిన ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

# 11, 12వ తేదీల్లో కలెక్టర్ల సమావేశం

- ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండో కలెక్టర్ల సమావేశం




**అమరావతి, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధ, గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది. సమావేశం మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టీకల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, నరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీయే, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐఏఎస్ అధికారులు పాల్గొంటారు.

# త్వరలో క్రిస్మస్ కానుక అందిస్తాం

- అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని పునరుద్ధరిస్తాం
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ తిరిగి అందిస్తాం
- రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తాం
- రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిపేసిన కమ్యూనిటీ హాల్స్ అన్నింటినీ పూర్తి చేస్తాం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి



**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. విజయవాడ నాలుగవ డివిజన్ వరలక్ష్మి నగర్ లో రూ. 80 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ను మంగళ వారం మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ప్రారంభించిన కమ్యూనిటీ హాల్స్ ను జనరల్ నిధులతో పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు.. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామన్నారు.. ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించామన్నారు.. ఈ ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నామన్నారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదన్నారు.. ఏ విద్యార్థిని ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు.. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు శానిటేషన్ కి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.. రాబోయే కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామన్నారు.. స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... వరలక్ష్మి నగర్ లో 2014 లో రూ. 50 లక్షలతో చంద్రబాబు నాయకత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పనులు ఆగిపోయాయన్నారు.. మేము అధికారంలోకి రాగానే తిరిగి పనులు ప్రారంభించి రూ. 80 లక్షల తో కమ్యూనిటీ హాల్ ను పూర్తి చేయడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి

- 7లో

# పవన్ కల్యాణ్ ఆఫీసుకు బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి అరెస్ట్

**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను చంపేస్తానంటూ ఆయన కార్యాలయానికి ఓ వ్యక్తి బెదిరింపు కాల్స్ చేయడం తెలిసిందే. ఈ కాల్స్ చేసిన వ్యక్తిని తిరువూరుకు చెందిన నూక మల్లికార్జునరావుగా గుర్తించారు. ఉప ముఖ్యమంత్రికి బెదిరింపు కాల్స్ రావడంతో వెంటనే స్పందించిన హెూంమంత్రి అనిత పోలీసులను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో, పవన్ కు బెదిరింపు కాల్స్ చేసిన మల్లికార్జునరావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ వ్యక్తి బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ స్టేడియం సమీపం నుంచి పవన్ పేషీకి కాల్ చేసినట్టు గుర్తించారు. అభ్యంతరకర భాషతో కూడిన సందేశం కూడా పంపాడు. తాజాగా అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకు ఇలా కాల్ చేయాల్సి వచ్చింది? దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది.

# ఎక్సైజ్ కమిషనర్ నిషాత్ కుమార్ ఆకస్మిక తనిఖీలు





**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** పన్ను రహిత మద్యం రవాణాను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని రాష్ట్ర అబ్కారీ శాఖ కమీషనర్ నిషాత్ కుమార్ స్పష్టం చేశారు. నిబంధనల మేరకు అధిక ధరలకు మద్యం విక్రయించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ నిషాత్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎక్సైజ్) రాహుల్ దేవ్ శర్మ గరికపాడు అబ్కారీ చెక్-పోస్ట్‌లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పర్యటనలో భాగంగా చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి వాటి పనితీరును తెలుసుకున్నారు. అనంతరం జగ్గయ్యపేటలోని ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో నిర్వహిస్తున్న క్రైం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్టీఆర్ జిల్లా గండేపల్లిలో ఉన్న సెంటినీ డిస్టిలరీని కూడా అధికారులు తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా అధికారుల బృందం ఇండియన్ మేడ్ లిక్కర్ తయారీలో ఉపయోగించే విభిన్న రకాల రసాయనాలను ధృవీకరించారు . అదనపు న్యూట్రల్ ఆల్కహాల్, బాట్లింగ్ ప్రక్రియతో సహా సంబంధిత విధానాలపై కూడా దృష్టి సారించారు.

# మెడికవర్డు ఫ్యామిలీ కార్డు ఆవిష్కరించిన కలెక్టరు షాన్ మోహన్



**కాకినాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ చేతుల మీదిగా మెడికవర్ హాస్పిటల్స్ మెడికవర్డు ఫ్యామిలీ కార్డును ఆవిష్కరించారు. వైద్య సేవలలో సరికొత్త ప్రారంభం –ఒక కార్డు, అనేక ప్రయోజనాలు ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ మాట్లాడుతూ,"ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు. ఈ ఫ్యామిలీ కార్డు వల్ల మెరుగైన వైద్య సేవలు సామాన్యులకు మరింత చేరువ అవ్వటానికి ఎంతో ఉపయోగపడతాయి. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఈ ఫామిలీ కార్డు ఒక ముందడుగు అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ ఎం.శుభాకర రావు మాట్లాడుతూ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ – ఇప్పుడు మెడికవర్డు ఫ్యామిలీ కార్డుతో సామాన్య ప్రజలతో బంధాన్ని బలోపేతం చేయడానికి, మేము సేవ చేసే ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో , అనుభవజ్ఞులైన డాక్టర్లతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను విస్తరించడానికి మా మార్గం అని అన్నారు. ఇప్పుడు మన 23 మెడికవర్ హాస్పిటల్స్ లో ఓపీ కన్సల్టేషన్‌లపై 30% తగ్గింపు,ఒపిడీ పరిశోధనలపై 15% తగ్గింపు, ఐపి, డే–కేర్ సేవలపై 10% తగ్గింపు (ఫార్మసీ, వినియోగ వస్తువులు మినహా), బీమా, కార్పొరేట్ అడ్మిషన్ల కోసం వైద్యేతర సేవలపై 50% తగ్గింపు,10 కి.మి.లోపు ఉచిత అంబులెన్స్ సౌకర్యం డ్రాప్,హోమ్‌కేర్ సేవలపై 30% తగ్గింపు (ఫార్మసీ మినహా), ?5000 కంటే ఎక్కువ బిల్లులకు ఫార్మసీపై 20% తగ్గింపు, హెల్త్ చెకప్ అప్స్ పై 10% తగ్గింపు పొందవచ్చు. ఈ కార్డ్ గరిష్టంగా నలుగురు కుటుంబ సభ్యులను కవర్ చేస్తుంది. మెడికవర్‌లో ఖర్చు చేసే ప్రతి ?1000కి ఒక్కో పాయింట్‌కి ?1 చొప్పున రీడీమ్ చేసుకోగలిగే ఫ్యామిలీ రివార్డులను అందిస్తుంది. లబ్ధిదారులు పేరు, వయస్సు,చిరునామా, ఫోన్ నంబర్ బ్లడ్ గ్రూపు వంటి వివరాలను అందించడం ద్వారా నమోదు చేసుకోవచ్చు,దీని తర్వాత ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ కార్డు వెంటనే వాట్సాప్ ద్వారా జారీ చేయబడుతుంది అనంతరం ఫిజికల్ నమోదు చేయబడిన చిరునామాకు కార్డులు అందించబడతాయని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ మార్కెటింగ్ హెడ్, ఎన్.నాగరాజు మాట్లాడుతూ మెడికవర్డు కార్డుతో మీరు ఎక్కడ ఉన్నా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు అని తెలిపారు.

# రాబోయేది మళ్లీ మన ప్రభుత్వమే...!

● కార్యకర్తలు ధైర్యంగా ఉండండి ● బొత్స సత్యనారాయణ పిలుపు



**కాకినాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** 2027లో జరిగే జెమిలీ ఎన్నికల్లో రాష్ట్రంలో తిరిగి మనం అధికారం దక్కించుకుంటామని రాష్ట్ర మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ తెలిపారు.సూర్య కళామందిర్ లో జరిగిన జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో బొత్స మాట్లాడుతూ, ప్రస్తుత పాలన ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైనది దుయ్యపెట్టారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలు ఏది ఇప్పుడు జరగట్లేదు అని తెలియజేశారు. 2027లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ తిరిగి అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫల మైనదని,ము–ఖ్యంగా ఇసుక అనేది ఎక్కడ దొరకడం లేదని తెలిపారు.అలాగే ప్రజలకు ఇస్తానన్న సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైనదని తెలిపారు.ముఖ్యంగా అమ్మ ఒడి వంటి సంక్షేమ పథకాలు పక్కన పెట్టారని దానివల్ల విద్యార్థిని,విద్యార్థులు తమ విద్యా సంవత్సరాన్ని నష్టపోతున్నారని తెలిపారు.అలాగే మహిళలకు ఉచిత బస్సు ఇస్తామని చెప్పి ఎప్పటికీ వరకు ఆ హామీని అమలు చేయని విషయాన్ని బొత్స గుర్తు చేశారు సర్ చార్జీల పేరుతో విద్యుత్ అతి భయంకరంగా పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు దక్కుతుందన్నారు.ఇలా చెప్పుకుపోతే అనేక రంగాలలో ఈ ప్రభుత్వం ఇప్పటికే అపజయం పొందిందని తెలుపుతూ చంద్రబాబు మాటలన్నీ అబద్ధాల మూటలుగా మారిపోయాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతు పండించిన పంటకు కనీస గిట్టిపాటు ధర లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఈ విషయంపై ఈ నెల 13న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సీజ్ ది షిప్ అంటూ కాకినాడ పోర్ట్ లో పవన్ మాట్లాడిన మాటల జోలికి తాను పోవడం లేదన్నారు అలాగే కాకినాడ ఎస్ ఈ జెడ్ పుట్టిన దగ్గర నుండి యనమల రామకృష్ణుడు రాజకీయాలలో ఉన్నారని మంచి చెడులు ఆయనకే బాగా తెలుసు అని బొత్స తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్త వెన్నుముక వంటి వారిని, ఎటువంటి పరిస్థితుల్లో కార్యకర్తను వదిలేలేదని స్పష్టం చేశారు. తమ కార్యకర్తలపై రెడ్ బుక్కు రాజ్యాంగ ప్రకారం అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇదే జరిగితే ఎవరినైనా ఎదిరించి తమని తాము కాపాడుకుంటామని బొత్స స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు కురసాల కనబాబు,మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, దాడిశెట్టి రాజా, గొల్లపల్లి సూర్యారావు, శాసన మండల సభ్యులు అనంత బాబు,తోట త్రిమూర్తులు,జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అను బాబు,ముద్రగడ పద్మనాభం యనమల కృష్ణుడు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ సుంకర లక్ష్మీ ప్రసన్న, మాజీ కూడా చైర్మన్ చంద్రకళ దీప్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఉభయ గోదావరి జిల్లాల మహిళా కో–ఆర్డినేటర్ జమ్మలమడక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

● స్వేచ్ఛ, శాంతి ,సమానత్వం, దేశ అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలి

● డాక్టర్ నాని బాబు అసిస్టెంట్ ప్రొఫెసర్ ● విద్యార్థులు తమ హక్కులు తెలుసుకోవాలి:డా మానికి రెడ్డి




**కాకినాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం,డాక్టర్ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ .బి ఈ వి ఎల్ .నాయుడు తెలియజేశారు. స్వేచ్ఛ సమానత్వాలు, హక్కులను కాపాడుకునేందుకు నిర్వహించే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్.నాయుడు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబర్ 10వ తేదీన ప్రపంచ ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, న్యాయం అందాలని విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటనను చేసిందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెస్ ఎన్ చారిటీస్ పీజీ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ఎం.నాని బాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అం శం పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మనిషి మనుగడకు, స్వేచ్ఛకు భంగం కలుగుతున్న సమయంలో మానవ హక్కులు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా హక్కుల పరిరక్షణకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిర్విరామ కృషిని వివరించారు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంఘటనలు వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ .మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని,యువశక్తి దేశానికి వెన్నెముక అని అన్నారు.అనంతరం ముఖ్య అతిధిని దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు

● కృష్ణ - గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ● ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి ● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కృష్ణ – గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ బాబు గెలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కోరారు. మంగళవారం మధిర రోడ్డు లోని ఆర్ఎస్ గార్డెనందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి కోట వీరబాబు అధ్యక్షతన పట్టభద్రుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా మాట్లాడుతూ తనకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందిన చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు అని ఆలపాటి రాజ అన్నారు. ఈ ఎన్నికలలో ప్రతి కార్యకర్త రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయదుంధుభి మోగించేలా కృషి చేయాలని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ బాబు కార్యకర్తలను కోరారు. నియోజకవర్గంలో 12 పోలింగ్ బూతులలో ఉన్న దాదాపుగా 9864 ఓటర్లను కలుసుకొని ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ప్రభుత్వ ఎమ్మెల్యే సౌమ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ,ఎమ్మెల్సీ అశోక్ బాబు, భారతీయ జనతా పార్టీ నియోజవర్గ కన్వీనర్ త సీతారామయ్య తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు.పట్టణ పార్టీ కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ స్వాగత ఉపన్యాసం పలికిన ఈ కార్యక్రమంలో చందర్లపాడు జిల్లా పరిషత్ మాజీ సభ్యులు వాసు రెడ్డి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉన్న నరసింహారావు, ఇంటిమాల ప్రవీణ్ తదితర బీజేపీ,జనసేనా పార్టీ నాయకులు,ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ రేమల్లి నందు డిసెంబర్ 10 న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం హెచ్ఎం ఎన్ లోదర్పాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు లోథర్ పాల్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్క వ్యక్తికి మానవ హక్కులు కలిగి ఉంటారని హక్కులను పొందుతూ,బాధ్యతగా మెలిగి మంచి విద్యార్థులుగా రాణించాలని ఆకాంక్షించారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర్ రావు మాట్లాడితే అమెరికాలో మార్టిన్ లూథర్ కింగ్ హక్కుల కోసం పోరాడగా, దక్షిణాఫ్రికా నల్లజాతి పౌర హక్కుల కోసం పోరాడిన నెల్సన్ మండేలా కృషి చేశారని తెలిపారు. మరో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వెలమర్తి రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నప్పటి నుంచి హక్కుల గురించి తెలుసుకోవాలని రెండో ప్రపంచ యుద్ధ సమయం జరిగిన తర్వాత ప్రపంచ శాంతి కోసం ఏర్పడిన ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ప్రపంచ మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గణిత ఉపాధ్యాయురాలు కేవీ కుమారి, హిందీ ఉపాధ్యాయులు జే పద్మ, తెలుగు ఉపాధ్యాయులు దివి పార్థసారథి, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు బి రాజశేఖర్,వ్యాయామ ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేపు పెడన లో ఉచిత వైద్య శిబిరం



**పెడన,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** విజయవాడకు చెందిన ప్రవీణ్ కార్డియాలజిస్ట్ హాస్పిటల్ పెడన పట్టణ మండల హోల్ సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరం (కళ్యాణమండపం) మెయిన్ రోడ్డు నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు పెడన పట్టణ హోల్‌సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా తెలియజేశారు. ఈ శిబిరము నందు ప్రవీణ్ కార్డియాలజిస్ట్ హాస్పిటల్ డాక్టర్ మద్దిరాల ప్రవీణ్ ఎండి డిఎం గుండె వ్యాధుల నిపుణులు వారి వైద్య బృందం వారిచే గుండెకు సంబంధించిన వ్యాధులకు మెదడు నరాలు సంబంధించిన వ్యాధులకు ఈసీజీ 2 డి ఏకో గుండె స్కానింగ్ పరీక్షలు ఉచితముగా నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వనున్నట్టు డా. కొల్లూరి చిన్నా తెలియజేశారు. కావున ఈ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న పెడన పట్టణ పరిసర ప్రాంత వ్యాధిగ్రస్తులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునవలసిందిగా డా. కొల్లూరి చిన్నా విజ్ఞప్తి చేశారు.

# నూజివీడులో రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ






**నూజివీడు,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** నూజివీడులో రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నూజివీడు ఇంచార్జ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాలెందు శేఖర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించి, వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాలెందు శేఖర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కరీం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గత 20 రోజులుగా నూజివీడు రవాణా శాఖ పరిధిలోని చాట్రాయి, ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి, చింతలపూడి మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు పాటించవలసిన రహదారి భద్రత నియమాలను వాహదారులకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం వల్ల పలు ప్రమాదాలు జరిగి, వయసుతో సంబంధం లేకుండా పలువురు వాహనదారులు తమ అవయవాలను కోల్పోవడంతో పాటు ప్రాణాలను సైతం కోల్పోయినట్లు వాహనదారులకు చెప్పారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో సంబంధం లేని వ్యక్తులు కూడా ఎదుటివారు చేసిన పొరపాట్లకు తమ ప్రాణాలను, అవయవాలను సైతం కోల్పోతున్నారన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు వాహనాలు అప్పగించవద్దని, అలా చేసిన ఎడల ఏదైనా ప్రమాదాలు జరిగిన సందర్భంలో వాహన యజమానులపై, పిల్లల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో రహదారి పక్కన మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. పరిమితికి మించి వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలపై కూడా చర్యలు తప్పమన్నారు. వాహనాల వేగ నియంత్రణ కోసం ప్రతి 15 రోజులకు ఒకసారి ఓవర్ స్పీడ్ గన్ తో పర్యవేక్షణ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు లేదా నలుగురు ప్రయాణిస్తే వాహనదారులకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తే, వాహనదారులకు జరిమానా విధించడంతోపాటు కేసులు నమోదు చేస్తున్నట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాలెందు శేఖర్ తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు వాహనాలకు సంబంధించిన రికార్డులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక డ్రైవ్ లో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కృష్ణవేణి, అన్నపూర్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సోమన్న "తొలకరి జల్లులు" పుస్తకావిష్కరణ



**చిత్తూరు,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న రచించిన 58వ పుస్తకం "తొలకరి జల్లులు" పుస్తకావిష్కరణ చిత్తూరు హరివిల్లు లలిత కళావేదిక ఆధ్వర్యంలో విజయం డిగ్రీ కళాశాలలో నాయుడు బిల్డింగ్, మిట్టూరు–చిత్తూరు లో ఘనంగా జరిగింది."తొలకరి జల్లులు" ఈ పుస్తకం హరివిల్లు గౌరవాధ్యక్షులు కట్టమంచి బాల కృష్ణారెడ్డి, సభాధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కృతి స్వీకర్త వల్లేరి హరి నాయుడు, విశ్రాంత అటవీశాఖ అధికారి ఏ.ఎల్.కృష్ణారెడ్డి ,విశ్రాంత జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ పిళ్ళై మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద ఆవిష్కరింపబడింది. అనంతరం ఈ కృతిని డా.వల్లేరి హరి నాయుడు దంపతులకు అంకితం ఇవ్వడం జరిగింది. .అనతి కాల వ్యవధిలో 60పుస్తకాలు వ్రాసి ముద్రించిన గద్వాల సోమన్న గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పద్య కవి పత్తిపాటి రమేష్,గానకోకిల సుగుణ మద్దిరెడ్డి, ప్రముఖ రచయిత్రి అరుణ కుమారి,హరివిల్లు కార్యవర్గం గోవింద్, మునిస్వామి, అతిరతిమహారథులు, ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులు, సాహితీమిత్రులు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# కాబోతున్న క్యాబినెట్ మంత్రి నాగబాబుకు అభినందనలు



**పెడన,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** త్వరలో ఏపీ క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చబోతున్న కొణిదల నాగబాబుకు అభినంద నలు తెలియజేస్తున్నట్లు జనసేన పార్టీ సెం ట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెడన నియోజక వర్గం నాయకులు దాసరి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అప్పుడు అన్నయ్య ఇప్పుడు తమ్ముడి కి కోట్లాది మంది అభిమానులకి వారధి అన్నారు. జనసేన మెగా అభిమానుల సారధి కొణిదల నాగబాబు ప్రజా సేవ నిర్వహణ లో విజయవంతం కావా లని ఆశిస్తున్నాము.ఈ అవకాశాన్ని కల్పించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞ తలు తెలుపుతున్నాము అని దాసరి అన్నారు.

# కుట్టు మిషన్లు,గ్రైండర్లు అందించిన లయన్స్



**నందిగామ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సేవా యజ్ఞంలో భాగంగా మహిళా సాధికారకతకు తమ వంతుగా సేవలు అందించడం జరిగిందని లైన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ అధ్యక్షులు మండడపు సీతారామయ్య తెలిపారు. మంగళవారం స్థానిక లైన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ కార్యాలయంలో రాష్ట్ర మహిళా సాధికారకత కార్యక్రమంలో భాగంగా ఐదుగురు కుట్టు మిషన్లు, ఏడు గ్రైండర్ లను మహిళలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు డాక్టర్ ఎర్రం రెడ్డి గాంధీ,డాక్టర్ పులి రజనీకాంత్,కోమటి రవికుమార్,పురం శెట్టి రామారావు,గోపు సుబ్రహ్మణ్యం,రాయుడి నరసింహారావు, మాలంపాటి ప్రసాద్, తొర్లికొండ సీతారామయ్య, నూకారపు సాంబశివరావు లు ఆర్థిక సహకారం అందించారు.

# రాళ్ళ రేవు హై స్కూల్ కి క్రీడా సామాగ్రి అందజేత




**కృత్తివెన్ను,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం రాళ్ళరేవు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చిన్న గొల్లపాలెం వాస్తవ్యులు మాజీ ఎంపిటిసి రేవు సాంబశివరావు తన సోదరుడు రేవు వీరకుమార్ (లేటు) జ్ఞాపకార్థం సుమారు పండ్రెండు వేల రూపాయలు విలువగల క్రీడా సామాగ్రిని పాఠశాల హెచ్ఎం జి చంద్రమోహన్ కు అంద చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రేవు సాంబశివరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి రాళ్ళరేవు జడ్పీ హై స్కూలు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకొస్తున్నారని అందుకు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పులిగడ్డ నాగరాజు యొక్క కృషి అమోఘం అని ప్రత్యేకంగా వ్యాయామ ఉపాధ్యాయుడిని ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి లో కూడా ప్రతిభ కనపరిచే రీతిలో విద్యార్థుల్ని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి చంద్రమోహన్ మాట్లాడుతూ తమ పాఠశాలకు 12000 వేల రూపాయలు విలువ గల క్రీడా సామాగ్రిని అందజేసిన సాంబశివరావు నకు పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. పెద్దల ఆశీస్సులతో ఉన్నత స్థాయిలో క్రీడలలోనే కాక విద్యలోనూ అత్యంత ప్రతిభ కనబరిచే రీతిలో తాము కృషి చేస్తామని అందుకు అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ అరవ మురళీకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు వీరంకి శ్రీనివాసరావు, మోహన్ రావు కే శ్రీనివాసరావు ఎస్ స్వప్న టి రాజేశ్వరి పి వకుళా దేవి తదితరులు పాల్గొని క్రీడా సామాగ్రిని అందించిన మాజీ ఎంపీటీసీ సాంబశివరావు నకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్ కృష్ణయ్య,బీద మస్తాన్ రావు కు శుభాకంక్షాలు తెలిపిన టి. డి.పి.నాయకులు అరుణ్ యాదవ్



**గిద్దలూరు, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ తరపున రాజ్యసభకు ఈ రోజు నామినేషన్ వేసిన బీదా మస్తాన్ రావు,ఆర్ కృష్ణయ్య లకు గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ గొప్ప అవకాశాన్ని కలుగజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి,పవన్ కళ్యాణ్ లకి, బీజేపీ పెద్దల కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అరుణ్ యాదవ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అంతటి మంచి మనిషి, సౌమ్యుడు, ఆపన్నులకు అండగనిలిచే గుణం ,తలలో నాలుకలా అందరినీ ఆదరించే మనస్తత్వం ఉన్న ఆర్ కృష్ణయ్య కి, ఆత్మీయ నేత బీద మస్తాన్ రావు లకి బొకే, శాలువా తో గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ సన్మానించారు. సీనియర్ రాజకీయవేత్తలకి ఈ అవకాశం రావటం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షించ దగ్గ విషయంగా భావిస్తున్నాం అని గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హోంగార్డుల కృతజ్ఞత!!

రోజువారి వేతనం పెంపుపై ఆనందంలో క్షీరాభిషేకం



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**సీఎం రేవంత్ రెడ్డికి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోంగార్డులు కృతజ్ఞతతో రోజువారి వేతనం వెయ్యి రూపాయల పెంపుపై ఆనందంలో క్షీరాభిషేకం చేశారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, వారపు పరేడ్ అలవెన్స్ కింద రెండు వందల రూపాయలు పెంచడంతో రాష్ట్ర మంతట హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో మల్లేశం, అధిక సంఖ్యలో హోంగార్డులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి ఉద్యమం ప్రతిబింబం!!

- పోరాటాల, త్యాగాల స్ఫూర్తి చిహ్నం
- రూపు రేఖల మార్పు జాతికే అవమానం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ తల్లి ఉద్యమం ప్రతిబింబం అని అన్నారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు చందర్. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...... పోరాటాల, త్యాగాల స్ఫూర్తి చిహ్నం తెలంగాణ తల్లి విగ్రహమును కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్షపూరితంగా వ్యవహరించడం కోసమే తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తల్లి యొక్క రూపు రేఖల మార్పు జాతికే అవమానం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సమయం కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం, కేవలం గత ప్రభుత్వమైన బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై కక్షపూరితంగా ఏ విధంగా వ్యవహరించాలో వ్యూహాలు రచించడం కోసం అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నదని తీవ్రంగా మండిపడ్డారు.

# వ్యక్తిత్వ వికాసానికి హక్కులను ఆయుధాలుగా వాడాలి

జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్



**నారాయణపేట డిసెంబర్ 10 (వార్తా ప్రభ)** హక్కులను ఆయుధాలుగా ఉపయోగించుకొని వ్యక్తిత్వ వికాసం దిశలో ముందుకు సాగాలని ఎవరి హక్కులకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మహమ్మద్ ఉమర్ అన్నారు. డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఇంచార్జ్ హెచ్ఎం విజయ అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అది బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందని బోధించారు.చైల్డ్ మ్యారేజ్, బాల కార్మికులు, ఉమెన్స్ హెల్ప్ లైన్లా అంశంపై మాట్లాడారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు. హక్కులపై అవగాహన పెంచుకోవాలని వాటికి విఘాతం కలిగినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి సంపూర్ణ న్యాయం పొందాలని సూచించారు. న్యాయపరమైన ఏమైనా సలహాలు సూచనలు అవసరమైతే 15100 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు మానవ హక్కులకు సంబంధించిన కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు.

# ఈనెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట డిసెంబర్ 10 (వార్తా ప్రభ)**తేదీ: 14-12-2024 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు!!

- హ్యూమన్ రైట్స్ బాధితులకు భరోసా
- ప్రశ్నిస్తాం!!పోరాడుతాం!! పరిష్కరిస్తాం!!
- ఎన్.హెచ్.ఆర్. అండ్ జే.ఎం. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వడ్లకొండ మహేందర్ గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించినది అని తెలిపారు ఎన్.హెచ్.ఆర్. అండ్ జే.ఎం. (నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ) రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వడ్లకొండ మహేందర్ గౌడ్. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న మానవ హక్కులను కాపాడే పోరాటాలు వివరించారు. హ్యూమన్ రైట్స్ బాధితులకు భరోసా అని తెలిపారు. ప్రతి వ్యక్తికి జాతి, మతం, లింగం, రంగు, భాష, ఆర్థిక స్థాయిని పట్టించుకోకుండా హక్కులు సమానంగా ఉంటాయి అని అందులో ముఖ్యమైన హక్కులు, జీవన హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, భావ ప్రకటన స్వేచ్ఛ అని తెలిపారు. ఈ హక్కులను ఉల్లంఘించకుండా పరిరక్షించడం ప్రతి ప్రభుత్వానికీ బాధ్యతగా ఉ ంటుంది అని, అన్యాయం జరిగినప్పుడల్లా న్యాయం కోసం ప్రభుత్వానికి మానవ హక్కులను తమ సంస్థ ద్వారా తెలియజేస్తూనే ఉ ంటామని స్పష్టం చేశారు. సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు కనకయ్య, కిరణ్, శ్రీహరి, రామరాజు, వంశీ, కృష్ణ పాల్గొన్నారు.

# రక్షణ సూత్రాలు పాటిద్దాం... ప్రమాదాలు నివారిద్దాం!!

- నిర్దేశిత లక్ష్యాలతో సంస్థకు ఉజ్వల భవిష్యత్తు
- ఆర్ అండ్ డి మేనేజర్ నారాయణరావు
- జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** రక్షణ సూత్రాలు పాటిద్దాం... ప్రమాదాలు నివారిద్దాం అని, రక్షణే ప్రథమం... రక్షణేఎల్లప్పుడూ అని ఉద్యోగులకు, కార్మికులకు సూచించారు సింగరేణి ఆర్ అండ్ డి మేనేజర్ నారాయణరావు, ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు మంగళవారం ఓపెన్ కాస్ట్ 5 గని ఆవరణలో 55వ సింగరేణి రక్షణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం ముఖ్యఅతిథిగా హాజరై... రక్షణ జెండాను ఆవిష్కరించి, ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఉద్యోగుల సంక్షేమానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలతో సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గనుల్లో రక్షణ పరంగా కార్మికులు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి కార్మికుడికి అవగాహన అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ చంద్రశేఖర్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, మేనేజర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వం గా వ్యవహరిస్తుంది

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బా.రా.స. దే విజయం.-బా.రా.స.నేత రవీందర్ యాదవ్.

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 10 (వార్తాప్రభ):**కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.కుట్రలకు పాల్పడటమే కాకుండా ప్రజాభిప్రాయన్ని పట్టించుకోవడం లేదన్నారు. సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను తాము తిరస్కరిస్తున్నామని అన్నారు.తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడం దారుణమని మండిపడ్డారు. బతుకమ్మ తెలంగాణ ప్రత్యేక పండుగ అని,అలాంటి బతుకమ్మను తొలగించి హస్తం పార్టీ గుర్తును పెట్టడంపై నిలదీశారు.ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకంను నిర్వహించారు.ఈ సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉద్యమ తల్లే తమ తల్లి అని,హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు.తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలా? అని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్రను,కేసీఆర్ పాలన ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుటిల ప్రయత్నాలు సాగవన్నారు.విగ్రహం నమూనాను మార్చినందుకు నిరసనగా పాలాభిషేకం చేసినట్లుగా వెల్లడించారు.ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం సరికాదన్నారు. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయని... కానీ పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అన్నారు.అలాంటి బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి తొలగించారని,ఇది మంచి పద్ధతి కాదని వెల్లడించారు. ప్రజల తరుపున భారాస పోరాడుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తామని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# డిసెంబర్ 11చలో బస్సు భవన్ జయప్రదం చేయండి.

**తొర్రూర్ డిసెంబర్ 10 (వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రవాణాలో ఉన్న బస్సుల సంఖ్యలు పెంచాలని డిమాండ్ తో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 ఛలో బస్సు భవన్ జయప్రదం చేయాలని ఆ పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు. మంగళవారం తొర్రూర్ లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రకరకాల పేరుతో 3000 బస్సుల తగ్గించారని అన్నారు.



సహజంగానే పెరిగిన రద్దీ ఉన్న రూట్స్ లో ఉన్న బస్సులు సరిపోవటం లేదంటే వాటిలో కొన్నింటిని తగ్గించి పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. అదనంగా యుద్ధ ప్రాతిపదికన నూతన బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు చదువుల కోసం వస్తున్న విద్యార్థులకు, వివిధ పనుల కోసం వస్తున్న పేద సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి బస్సులు లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో ప్రయాణికుల కు ఎదురవుతున్న సమస్యలను తొలగించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. బస్సుల సంఖ్య పెంచాలని ఇప్పటికే రాష్ట్ర వ్యాపితంగా అనేక డిపోల ముందు ధర్నాలు నిర్వహించిన ప్రభుత్వం లో చలనం లేని కారణంగా డిసెంబర్ 11న బస్సు భవన్ మందు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన తెలియజేశారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు,ఊడుగుల రాములు సెగ్గం యాకయ్య,మండల నాయకులు బూర్గుల మోష బంగారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణతల్లి విగ్రహానికిపాలాభిషేకం"

కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



**అడ్డగూడూరు: డిసెంబర్10( వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా అడ్డగూడూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చి తెలంగాణ సచివాలయం ముందు నూతన విగ్రహ ఏర్పాటుకు నిరసనగా పాలాభిషేకం చేశామని అన్నారు. ఆదర్శంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం బదులు సోనియాగాంధీ ప్రతిరూపంగా ఉన్న విగ్రహంల మార్చారని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని యధావిధిగా తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, పూలపల్లి జనార్దన్ రెడ్డి, పొన్నబోయిన రమేష్, వెంకటేశ్వర్లు,నాగులపల్లి దేవగిరి, గజ్జెల్లి రవి, బాలెంల పరశురాములు ,గూడెపు నరేష్, బాలెంల రాజు, పయ్యావుల రమేష్, బాలెంల అయోధ్య, మందుల కిరణ్, ఇటికాల అంజయ్య, బాలెంల మల్లయ్య బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# సమయపాలన, క్రమశిక్షణ చాలా ముఖ్యం!!

- నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించాలి
- మానసికంగా దృఢంగా ఉంటూ సవాళ్లను ఎదుర్కోవాలి
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** సమయపాలన, క్రమశిక్షణ చాలా ముఖ్యం అని ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న ఏఆర్ కానిస్టేబుళ్ళకు పలు సూచనలు చేశారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు మంగళవారం కమీషనరేట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి విధి నిర్వహణలో ఏ విధంగా నడుచుకోవాలి అనే అంశాలను తన అనుభవపు మేధస్సును జోడించి సూచనలు చేశారు. నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించాలి అని తెలిపారు. మానసికంగా దృఢంగా ఉంటూ శాఖా పరంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవాలి అని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఏఆర్ ఏసీపీలు పాల్గొన్నారు.



# విద్యార్థికి ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ రు. 28,000/- ఆర్థిక సాయం



**హైదరాబాద్, డిసెంబరు 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ చేయూతనిచ్చింది. విద్యార్థి చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా అవసరమైన మొత్తాన్ని అందించింది. వివరాల్లోకి వెళితే.. సాయి తేజ అనే ఇంటర్ విద్యార్థిని కేశవ్ స్మారక్ జూనియర్ కాలేజ్‌లో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వారి తండ్రికి ఇటీవలే రోడ్డు ప్రమాదం జరగడం, ఆరు నెలల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. దీంతో, కాలేజీ ఫీజుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని, సాయం చేసేందుకు ముందుకొచ్చారు. ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్, జనరల్ సెక్రటరీ మేకల కార్తీక్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ బైకానీ శ్రీశైలం యాదవ్‌తో కలిసి సాయి తేజ లు వారి సోదరీమణి అంజలి కి రూ. 28,000/- చెక్కును అందించారు.

# ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా యువజన నాయకులు



**తొర్రూర్ డిసెంబర్ 10 (వార్తా ప్రభ)**పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ని మంగళవారం యువజన కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కే ఆర్ దిలీప్.హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇటీవల కాలంలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన,వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు కుమారుడైన కెఆర్ దిలీప్ రాజ్ నీ, పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడి యశస్విని ఝాన్సీ రెడ్డి అభినందించి,శాలువాలతో సన్మానించి ఆయనకు,శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించి అర్జిదారులకి న్యాయం చేయాలి

**సిద్దిపేట డిసెంబర్ 10 ( వార్త ప్రభ)**:సిద్దిపే ట సమీకృత జిల్లా కార్యా లయ సముదా యంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ప్రజావాణి అర్జిదారుల నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.

# ఎడిటోరియల్

## బాలినేని మోసపోయారా ?

పాతికేళ్ళకు పైగా రాజకీయ జీవితంతో డైనమిక్ లీడర్ గా పేరు తెచ్చుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పాలిటిక్స్ ఇపుడు ఏ వైపు అని అంతా ప్రశ్నిస్తున్న సందర్భం. బాలినేని ముక్కు సూటి రాజకీయం వికటించిందా లేక ఆయన కుండబద్దలు కొట్టే తీరుకు క్లైమాక్స్ పొలిటికల్ ట్విస్ట్ ఇదేనా అని కూడా చర్చించుకుంటున్నారు.రాజకీయాల్లో ఉన్న వారికి పదవుల మీద ఆశ ఉంటుంది. కానీ పదవులే పరమార్థం అయితే కాదు. అందునా సీనియర్ మోస్ట్ లీడర్లుగా ఉన్న వారు సొంత వ్యక్తిత్వంతో దశాబ్దాలుగా జనాలకు చేరువ అయిన వారు ఒక్కసారిగా ప్లేట్ ఫిరాయిస్తే అసలు బాగుండదు అంతే కాదు తమది కాని చెప్పులో కాలు పెడితే కూడా వేలు కూడా లోపలికి దూరదు, పైగా నొప్పి అదనం అవుతుంది.ఇవన్నె మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురించే. ఆయన పాతికేళ్ళ రాజకీయంలో ఎపుడూ పైచేయిగానే ఉంటూ వచ్చారు. కానీ ఫస్ట్ టైం ఆయన మోసపోయారా అన్న చర్చ అయితే వస్తోంది. దివంగత నేత వైఎస్సార్ చలువతో 1999లో తొలిసారి ఒంగోలు నుంచి పోటీ చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని 2004, 2009లలోనూ వరసగా గెలిచారు. ఇక వైఎస్సార్ రెండవసారి సీఎం అయ్యాక బాలినేనిని మంత్రిని చేసారు.అయితే వైఎస్సార్ మరణానంతరం బాలినేని జగన్ సైడ్ తీసుకున్నారు. వైసీపీలో ఆయన పునాదుల నుంచి ఉంటూ వచ్చారు. 2012 ఉప ఎన్నికల్లోనూ గెలిచారు. అయితే 2014లో బాలినేని ఓడారు 2019లో మళ్ళీ గెలిచారు. తొలి మూడేళ్ల పాటు జగన్ కేబినెట్ లో మంత్రిగా పనిచేశారు.ఇక జగన్ ముందే చెప్పి మరీ చివరి రెండేళ్ల కాలానికి మంత్రి మండలిలో మార్పులు చేశారు. అలా చాలా మందితో పాటుగానే బాలినేని మంత్రి పదవి పోయింది. నాటి నుంచి అసంతృప్తిని పెంచుకున్న బాలినేని 2024 ఎన్నికల ముందే టీడీపీలో టీడీపీలో చేరాలనుకున్నారని ఆయనే స్వయంగా మీడియాకు ఇటీవల చెప్పారు.ఏదైతేనేమి ఆయన జనసేనలో చేరారు. అది కూడా తనకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేయాలన్న ఒప్పందం మేరకే ఆయన వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నారు అని ప్రచారం సాగింది. ఇక ఎమ్మెల్సీ సీటుని కూడా ఆయనే ఖాళీ చేయించి పెట్టుకున్నారు అని మరో ప్రచారం సాగింది.జయమంగళం వెంకటరమణ అనే ఎమ్మెల్సీతో రాజీనామా చేయించింది బాలినేని అన్న పుకార్లు వినిపించాయి. ఇక ఎమ్మెల్సీగా నెగ్గితే మంత్రి పదవికి జనసేన అధినేత పవన్ హామీ ఇచ్చారు అన్న దాంతో బాలినేని ఆయన అనుచరులు ఊహాలోకంలోనే విహరించారు అని అంటున్నారు.అయితే ఇక్కడే బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. బాలినేనికి దక్కాల్సిన మంత్రి పదవి కాస్తా ఇపుడు పవన్ సొంత సోదరుడు నాగబాబుకు వెళ్తోంది. ఆ విధంగా జరగడానికి తెర వెనక స్కెచ్ ఎవరు గీసారు ఏమో తెలియదు కానీ ఇపుడు బాలినేని రాజకీయం క్రాస్ రోడ్స్ మీదకు వచ్చిందని అంటున్నారు.వైసీపీ కాంగ్రెస్ లలో తనను ఆదరించిన వైఎస్ కుటుంబాన్ని కాదనుకుని అత్యాశకు పోయి పార్టీ మారిన బాలినేని ఇలా వచ్చి అలా మినిస్టర్ పోస్టు దక్కించుకోవడం అంత సులువు అని ఎలా అనుకున్నారో అర్థం కావడం లేదని అంటున్నారు.ఆయనకు టీడీపీ, జనసేనల నుంచే సరైన ఆదరణ దక్కడంలేదు అని అంటున్నారు. ఒంగోలులో ఉన్న టీడీపీ జనసేన నేతలు బాలినేనిని ఇప్పటికీ వైసీపీ నేతగానే చూస్తున్నారు. ఆయనకు ఏ చిన్న అవకాశం ఇచ్చినా వారు ఊరుకునే సీన్ అయితే లేదు అని అంటున్నారు.మరి మొదటి నుంచి ఉన్న వారిని కాదనుకుని అయిదేళ్ళ పాటు అధికార పార్టీలో ఉంటూ అన్నీ అనుభవించి ఈ రోజు పార్టీ ఫిరాయించి వచ్చిన బాలినేనికి పెద్ద పీట కూటమి పెద్దలు ఎలా వేస్తారు అని ఆయన అనుకున్నారో తెలియదు అంటున్నారు.ఇక తాను అపుడే మంత్రి అయినట్లుగా భావించి బాలినేని జగన్ మీద పర్సనల్ గా కూడా కామెంట్స్ చాలా గట్టిగానే చేశారు. దాంతో ఆయన మళ్లీ వైసీపీ గూటికి వెళ్ళే ప్రసక్తే లేకుండా చేసుకున్నారు అని అంటున్నారు. ఈ దెబ్బతో బాలినేని జీవితం ఎటూ కాకుండా పోయింది అని అంటున్నారు.ఇక బాలినేనికి హామీ ఇచ్చి తన సోదరుడిని మంత్రి పదవితో సత్కరించాలనుకోవడం వెనక పవన్ ఆలోచనలు ఏమిటి అన్న చర్చ కూడా సాగుతోంది. జనసేనలో రెడ్లకు కూడా ప్రాధాన్యత ఇస్తామని చెప్పుకోవడానికి బాలినేనికి మంత్రి పదవి అని పవన్ పట్టుబట్టారని కూడా ఒక దశలో ప్రచారం సాగింది. అలా జరిగి ఉంటే పవన్ హామీకి కూడా ఎంతో ప్రాముఖ్యత వచ్చేదని అంటున్నారు.ఇపుడు బాలినేనిని పవన్ ఎలా అకామిడేట్ చేస్తారో ఏమో తెలియదు కానీ మొత్తానికైతే బాలినేని ఇంట్లో ఏడుపులు మొదలయ్యాయని అంటున్నారు. ఆశకు పోతే ఇలాగే ఉంటుంది అని బాలినేని మీద కామెంట్స్ పడుతూంటే హామీలు ఇచ్చి ఇలా చేస్తే రేపటి రోజున చేరే నేతలు ఎంత మంది ఉంటారు అన్నది కూడా జనసేన వైపుగా ప్రశ్నలు సంధిస్తున్న వైనం ఉంది.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్



**మచిలీపట్నం డిసెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ విధుల పట్ల అంకితభావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ లోని తమ చాంబర్లో అర్హత గల అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంకితభావంతో అప్పగించిన విధులు నిర్వర్తించి, తాము పనిచేస్తున్న శాఖలో అధికారుల మన్ననలు పొందాలని కారుణ్య నియామకాలు పొందిన అభ్యర్థులకు సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధంగా అర్హులైన 8 మంది అభ్యర్థులను ఉమ్మడి కృష్ణ జిల్లా పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో నియమించారు. నియామకాలు పొందిన వారిలో వారి అర్హతలను బట్టి 5 మందిని జూనియర్ అసిస్టెంట్లుగా, ముగ్గురిని ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించారు.

## అర్ కృష్ణయ్యని కలిసి ముందస్తు అభినందనలు తెలిపిన శివకుమార్ పట్నాయక్

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రాజ్యసభ స్థానానికి నామినేషన్ వేయడానికి అసెంబ్లీ ప్రాంగణంలో వచ్చిన సందర్భంగా ప్రముఖ బీసీ జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య కి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ తరపున రాష్ట్ర కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్ ముందస్తు అభినందనలు తెలిపారు.



# చంద్రబాబు పాలనలో శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి

## తన పుట్టినరోజు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10: (వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ కొనియాడారు. మంగళవారం బైపాస్ రోడ్డు లోని వియం రంగా జంక్షన్ (సితార) వద్ద తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ ఆధ్వర్యంలో జలీల్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును జలీల్ ఖాన్ కట్ చేసి అభిమానులతో, పార్టీ నాయకులతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జలీల్ ఖాన్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తున్నానని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. తెలుగుదేశం 45వ డివిజన్ నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ తన కుమార్తె రాజకీయ రంగ ప్రవేశం జరగడానికి జలీల్ ఖాన్ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. కార్పొరేటర్ 45వ డివిజన్ అభివృద్ధికి జలీల్ ఖాన్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి పనులు, తమకు ఇచ్చిన తోడ్పాటు వలనే 45వ డివిజన్లో తన కుమార్తె మాధురి లావణ్య కార్పొరేటర్ గా గెలవడం జరిగిందన్నారు. 45వ డివిజన్లోని పలు రోడ్లను, డ్రైన్లను జలీల్ ఖాన్ మార్గదర్శకత్వంలో తాము అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ, మరుపిళ్ల రాజేష్, ఎన్డీఏ కూటమి నాయకులు మైలవరపు దుర్గారావు, అత్తలూరి పెద్దబాబు, రెడ్డిపల్లి రాజు,పల్లంటి గంగాధర్, బోనం వెంకటయ్య, శరత్, ముత్యాల రాంబాబు, కోటేశ్వరరావు, సతీష్ , బెవర కిరణ్ ,శివ, గణేష్, డాక్టర్ రత్నమాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఉవ్వెత్తున లేసి ఉరకలు వేసిన యువ ప్రతిభా కృష్ణా తరంగం

- విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ప్రారంభమైన కృష్ణా తరంగ్-2024
- యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష
- సుస్థిర ఉపాధి అవకాశాలకు వీలుకల్పించేలా నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10:-(వార్తా ప్రభ ప్రతినిధి)**యువతీయువకుల ఆనందోత్సాహాల తరంగాల మధ్య కృష్ణా విశ్వవిద్యాలయ కృష్ణా తరంగ్ - 2024 అంతర కళాశాలల యువజనోత్సవం మంగళవారం విజయవాడ, కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల (కేబీఎన్)లో ప్రారంభమయ్యాయి. ఈ నెల 12వ తేదీ వరకు జరిగే అంతర కళాశాలల యువజనోత్సవ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువతలోని ప్రతిభాపాటవాలను వెలికితీసి ప్రోత్సహించేందుకు కృష్ణా విశ్వవిద్యాలయం ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ ఉత్సవాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలోనే స్కిల్ సెన్సస్‌కు శ్రీకారంచుట్టడం జరిగిందని.. యువతలోని నైపుణ్యాలు ఏంటనేవి నమోదు చేసి.. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సుస్థిర ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు తగిన నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాల నైపుణ్యాలను కూడా పెంపొందించేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. స్వర్ణాంధ్ర ఏ 2047పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని.. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాలన్న తపనతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల గతంలో ఎప్పుడూ ఎక్కడాలేని విధంగా ఒకేరోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి మేధస్సు మరింత ఇనుమడించేలా, మరింత గుర్తింపు వచ్చేలా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత ఓ మంచి లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషిచేయాలని మంత్రి కొల్లురవీంద్ర సూచించారు.కార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ఇన్‌ఛార్జ్) ఆర్.శ్రీనివాసరావు, రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ కె.శోభన్‌బాబు, కృష్ణా తరంగ్ కన్వీనర్ డాక్టర్ ఎం.కోటేశ్వరరావు, కేబీఎన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతి ద్వారా అభివృద్ధి చేసే రోడ్ల పరిశీలన

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా నగర పరిధిలోగల పిపిపి మోడల్ లో అభివృద్ధి చేయబోతున్న 17 ప్రాంతాలలో ఉన్న రోడ్ల ను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సర్కిల్ 1 పరిధిలోని బి.ఆర్.పి రోడ్, నెహ్రూ రోడ్, కేటి రోడ్, కుమ్మరిపాలెం, సితార సెంటర్ నుండి సివిఆర్ ఫ్లైఓవర్, మొత్తం 7.37 కిలోమీటర్ల రోడ్లను, సర్కిల్ 2 పరిధిలోని బి.ఆర్టి..ఎస్ రోడ్, సాంబమూర్తి రోడ్, జీఎస్ రాజు రోడ్, 7.26 కిలోమీటర్ల రోడ్లను మరియు సర్కిల్ 3 పరిధి హెచ్టీ లైన్ రోడ్, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, పెనమనేని పాలీ క్లినిక్ రోడ్, టిక్కిల్ రోడ్, సిద్ధార్థ స్కూల్ రోడ్, జమ్మి చెట్టు సెంటర్ నుండి సిద్ధార్థ సర్కిల్ వరకు మదర్ తెరిసా సర్కిల్ నుండి అమ్మ కళ్యాణ మండపం వరకు పి.వి.పి.మాల్ రోడ్, రమేష్ హాస్పటల్ 8.37 రోడ్లను, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిపై 23 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఏపీ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ సభ్యులు, పాల్గొన్నారు.

# ఏపీలో రైతుల సమస్యలపై డిసెంబరు 13న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ ఉద్యమం

## అన్నదాతకు అండగా వైసీపీ పోస్టర్లకు విడుదల చేసిన మాజీ మంత్రి, మేయర్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్నదాతకు అండగా వైయస్ ఆర్ సిపి పోస్టర్‌ను చేసిన మాజీ మంత్రి వెలంపల్లి, ఎమ్మెల్సీ ఎమ్ డి రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మంగళవారం విడుదల చేశారు.డిసెంబర్ 13 న ఎన్టీఆర్ జిల్లా వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నా కార్యక్రమం, విజ్ఞాపన పత్రం అందజేసే కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న రైతులు, వైసిపి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయండని వెలంపల్లి పిలుపునిచ్చారు.ఏపీలో రైతుల సమస్యలపై డిసెంబరు 13న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ చేయనున్న ఉద్యమ పోస్టర్ ను మంగళవారం నాడు బ్రాహ్మణ వీధిలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యులు ఎమ్ డి రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని అన్నదాతకు అండగా వైయస్ ఆర్ సిపి దగా చేస్తున్న కూటమి సర్కార్ పై నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజి మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డిసెంబర్ 13 న ఎన్టీఆర్ జిల్లా వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నా కార్యక్రమం, కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందజేసే కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, విజయవాడ పశ్చిమ వైసిపి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

# చిట్టినగర్ సెంటర్లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం చిట్టినగర్ లోని మోతి మసీద్ కమిటీ కోశాధికారి పఠాన్ రషీద్ ఖాన్, మోతి మసీదు సెక్రటరీ ఎస్.కె. సుభాని ఆధ్వర్యంలో చిట్టినగర్ సెంటర్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను జలీల్ ఖాన్ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ను నాయకులు గజమాలతో సత్కరించారు. కేక్ కటింగ్ అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోతీ మసీదు కమిటీ ఉపాధ్యక్షులు ఎస్. కె . నాగూర్ ,మైనార్టీ నాయకులు ఎస్. కె .మస్తాన్ ,48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ తదితరులు పాల్గొని జలీల్ ఖాన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత జలీల్ ఖాన్ రాక సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

# 47 వ,డివిజనులో నిరంతరం కొనసాగుతున్న తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఒకరికొకరు పోటీ పడి నమోదు చేస్తున్నారు. ఇది నిరంతర ప్రక్రియ గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాద్ (చిన్ని ) ఆధ్వర్యంలో 47వ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు నేతృత్వంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం కలరా హాస్పిటల్ ఎదురు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురికిపూడి కోటేశ్వరరావు, దానపోయిన శ్రీనివాసరావు, వాండ్రాసి బంగార్రాజు, ప్రభుదాస్, బండారు లక్ష్మణరావు, సూరపల్లి అరుణ్, ఆనంద్, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓ పాస్టర్ నిర్వాకంతో పసిబిడ్డ బలి

**చేజర్ల డిసెంబరు 10 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లి చర్చిలో అనారోగ్యనికి గురై గిరిజన బాలిక భవ్యశ్రీ (8) మృతి చెందింది.వివరాలు ఇలా ఉన్నాయి.ఓ పాస్టర్ నిర్వాకంతో నిండు పసి మనసు ఈ లోకాన్ని విడిచి పరలోకంకి వెళ్ళింది. పాస్టర్ మట్టయ్య ఆ బాలికకు వైద్యసేవలు పొందనీకుండా చేసి తానే ప్రార్ధనలతో నయం చేస్తానని నమ్మించి నెలరోజులకు పైగా చర్చిలో వుంచుకుని చివరకు నిండు ప్రాణాన్ని బలి తీసుకు న్నాడు.సోమవారం అర్ధరాత్రి బాలిక మృతి చెందిన తరువాత పాస్టర్ మట్టయ్య అక్కడి నుండి పరారయ్యాడు.బాలిక బంధువు లను మరియు మృత దేహాన్ని హడావుడిగా వారి స్వగ్రామం అయిన బాలాజీరావు పేటకి పాస్టర్ బంధువులు పంపించారని బాలిక బంధువులు ఆరోపించారు. దీనితో బాలిక తల్లిదండ్రులు భోరున విలపిస్తున్నారు.ఇలాంటి పాస్టర్లపై చర్యలు తీసుకోవాలని బాలిక తల్లిదండ్రులు తమ ఘోషను ఆవేదనను వినిపిస్తున్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ఎమ్మెల్యే జనాబ్ జలీల్ ఖాన్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తారా పేటలోని ఆయన కార్యాలయంలో జరిగిన వేడుకలలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువ తో సన్మానించారు. జలీల్ ఖాన్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో టిడిపి నాయకులు కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ సి సి సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త షేక్ ఖాజా మోహిద్దీన్, తెదేపా నాయకులు మరుపిళ్ల తురుమలేష్,దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తాం

**యాడికి: డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భూ సమస్యలతో పాటు ప్రజలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని యాడికి తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి అన్నారు. యాడికి మండలం నగరూరు గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, మండల పరిషత్ అధికారి వీర్రాజు మాట్లాడారు. కేవలం భూ సమస్యలే కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# అదానీ ఒప్పందాలను రద్దుచేయండి, కరెంట్ చార్జీలు తగ్గించండి

**గొల్లపాలెం గట్టు ప్రాంతంలో సిపిఎం పశ్చిమ నగర 23వ మహాసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రజలపై భారాలు మోపిన అదానీ కంపెనీ ఒప్పందాలను రద్దు చేసి, కరెంట్ చార్జీలు తగ్గించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) విజయవాడ పశ్చిమ నగర 24వ మహాసభ పాతబస్తీ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో మంగళవారం జరిగింది. తొలుతగా నెహ్రూ బొమ్మ సెంటర్లో సిపిఎం జెండాను పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పిళ్ళా రాంబాబు ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రదర్శనగా గొల్లపాలెం గట్టు మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కే. శ్రీదేవి, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ, 50వ డివిజన్ కార్పొరేటర్, పశ్చిమ సిటీ కార్యదర్శి జోయి సత్యబాబు, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మీ సభ్యులు కె. సూరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి. హెచ్ బాబు రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలన ప్రజలను నిరాశ పరిచిందని, పదిన్నర ఏళ్ళ మోడీ పాలన దేశాన్ని, రాష్ట్రాన్ని నిండా ముంచేసిందన్నారు. అందుకే కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సిపిఎం సమర శంఖం పూరిస్తోందన్నారు. రాష్ట్రంలో భిన్నమైన పరిపాలన చేస్తాం. గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలన చేస్తామని అధికారంలోకి వచ్చి, దేనిట్లో తేడా లేకుండా గత ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం ప్రయాణం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రాన్ని ఆరు నెలల్లో రూ.67 వేల కోట్లు అప్పులు చేసిందన్నారు. బాదుడే బాదుడు అన్న టిడిపి మళ్లీ విద్యుత్ బాదుడు ప్రారంభించి ఆరు నెలల్లోనే రాష్ట్ర ప్రజలపై రూ. 14 వేల కోట్ల భారాలు మోపిందన్నారు. ఆఖరికి రోడ్ల మీద నడవటానికి కూడా హైవేలే గాకుండా రాష్ట్ర హైవేల మీద కూడా టోల్ బాక్స్ పెడతామని చెప్పటం అంటే సిగ్గు చేటు మరొకటి లేదన్నారు. సూపర్ సిక్స్ హామీల అమాల్లో ఒక్క పెన్షన్లు పెంపు తప్పు మిగిలిన హామీలు అమలు జరగలేదన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన సహాయాన్ని పొందడంలో ఈ ప్రభుత్వం విఫలమవుతోందని ఘాటుగా విమర్శించారు. అందుకే ప్రభుత్వాలు మారటం కాదు, నాయకులు మారటం కాదు, విధానాలు మారాలి అది వామపక్ష విధానాలు రావాలి. ఈ దేశంలో కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలు పోవాలి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్కు అవినీతి మీద పోరాటంలో చిత్తశుద్ధి ఉందా. ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే లక్ష కోట్ల రూపాయలు భారం పడుతుందన్న మీరు చెప్పిన ఒప్పందాలు ఎందుకు కొనసాగిస్తున్నారని నిలదీ శారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ఎవరైతే లంచాలు తీసుకున్నారని చెబుతున్నారో ఆ కంపెనీ ఒప్పందాలను రద్దుచేసి విద్యుత్ చార్జీలు తగ్గించాలన్నారు. అందుకె వీటికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలపై భారాలు మోపుతున్న పాలకుల వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతుందన్నారు. శాఖ మొదలుకొని రాష్ట్ర మహాసభల్లో విద్యుత్ భారాలపై పోరాటం చేస్తానని బాబూరావు హెచ్చరించారు. జెండాలు వేరైనా అందరికీ ఒకే ఏజెండాగా పాలన సాగిస్తున్నారన్నారు. చంద్రబాబు యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందన్నారు. ఆఖరికి యువతకు నిరుద్యోగ భృతి కూడా అమలు చేయలేదన్నారు. నాణ్యమైనమద్యం ఇస్తామంటున్నారు. అదికాదునాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అని మాట్లాడుతున్నారు. సమానత్వం కావాలన్నారు. పశ్చిమ ప్రాంత కొండ ప్రాంత ఇళ్ళకు పట్టాలిచ్చి, రిజి స్ట్రేషన్లు చేయాల్సిన అవసరం అందన్నారు. జక్కంపూడిలో టిడ్కో ఇళ్లకు పేద ప్రజలు అప్పులు చేసి డబ్బులు కడితే ఇంతవరకూ జగన్ ప్రభుత్వం ఇళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీనిపై ఆలోచన లేదన్నారు. దుర్గా కోఆపరేటివ్ బ్యాంకు మూసేయడం బాధాకరమన్నారు. బ్యాంకునుమోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎన్నికలలో గెలవటానికి కోట్లు ఖర్చుచేసి ఇప్పుడు అవి వసూలు చేసుకునే పనిలో పడ్డారని విమర్శించారు. బుడమేరు వరద వచ్చి 100 రోజులు పూర్తైనా నేటికి బాధితులకు నష్టపరిహారం అందకపోటం బాధాకరమన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తే వారికి బుద్ధి చెప్పాలన్నారు. అందుకే పేద ప్రజలకు ఎర్రజెండా, సిపిఎం పార్టీ అండగా ఉంది, పోరాటాలు చేస్తుందన్నారు.

**మోటూరు హనుమంతరావు భవన్లో ...**వించిపేటలో సభ ముగిసిన అనంతరం నాయకులు, కార్యకర్తలు కొత్తపేటలోని సిపిఎం పార్టీ కార్యాలయం మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్కు వేరుకుని సిఎం పశ్చిమ నగర 28వ మహాసభ సమావేశం కొనసాగించారు. పార్టీ నాయకులు ఇ.వి. నారాయు, జి. ఆదిలక్ష్మి అధ్యక్షతన ప్రారంభమైన సభలో తొలుతగా సిపిఎం పార్టీ ఆలిండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏచూరి సీతారాం, ముఠా కార్మిక నాయకుడు పి. ఎరకయ్యల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం సిసిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ మాట్లాడుతూ– ఆధానీ కంపెనీ అవినీతి వల్ల ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. దేశంలో ఉన్న సర్వ సంపదను ఆదానీ, అంబానీకి ప్రధాని మోడీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు. టిడిపి, జనసేన పార్టీలు బిజెపి మోడీతో జతకట్టి ప్రజలపై భారాలు మోపుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో మత విద్వేషాలు పెంచి పోషిస్తున్నారన్నారు. బుడమీ రు వరదలతో చాలామంది ఇబ్బందులు పడితే ఇంతవరకూ వారికి నష్టపరిహారం కూటమి ప్రభుత్వం ఇవ్వకపోవటం బాధాకరమన్నారు. 25వ మహాసభలో పార్టీ చేసిన తీర్మానాలు, పశ్చిమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి, కొండ ప్రాంత వాసులకు పట్టాలు ఇవ్వాలి. షేక్ రాజా ఆపత్రి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి, స్టేడియం నిర్మాణం పూర్తిరేసి అందుబాటులోకి తేవాలి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని తీర్మానించారు. ఈ మహాసభలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పశ్చిమ సిటీ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# అదానీని తక్షణమే అరెస్టు చేయాలి- సిపిఐ



**కళ్యాణదుర్గం: డిసెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్థిక ఉగ్రవాది అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలంటూ సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణ కేంద్రంలో అదానీ వేష దారణలో ఉన్న వ్యక్తిని సీపీఎం కార్యకర్తలు గోలుసులతో కట్టి వీధుల్లో ఊరేగించారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో రూ. లక్ష కోట్ల ప్రజాధనాన్ని అదానీ దోచుకున్నాడని వెంటనే అరెస్ట్ చేయకపోతే ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

# ములకలేడులో రెవెన్యూ సదస్సు నిర్వహించిన ఆర్డీవో

**కళ్యాణదుర్గం: డిసెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని శెట్టూరు మండలం, ములకలేడు గ్రామంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో వసంత్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.

# జయరాజ్ కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణం

**సింగరేణి భవన్ లో ఆత్మీయ అభినందన సభలో సీఎండీ ఎన్.బలరామ్**



**హైదరాబాద్ : డిసెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** సింగరేణి ఉద్యోగి, కవి జయ రాజ్ తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రకు గుర్తింపుగా తామ్ర పత్రం, నగదు పురస్కారంతో సన్మానించబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన సింగరేణీయులందరికీ గర్వకారణమని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. కవిగా ప్రజా చైతన్య ఉద్యమాల్లో ఆయన ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు, అక్షరాస్యత పెంపునకు తన రచనల ద్వారా ఎంతో కృషి చేశారన్నారు. మంగళవారం సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయ రాజ్కు చోటు దక్కడం సింగరేణీయులందరికీ లభించిన గౌరవమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, డైరెక్టర్(పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్), ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు మాట్లాడుతూ ప్రజా కవిగా జయ రాజ్ ఎన్నో స్ఫూర్తి గీతాలు రాశారని కొనియాడారు. ఈ సందర్భంగా జయ రాజ్ మాట్లాడుతూ సింగరేణి అందించిన సహకారం, ప్రోత్సాహం వల్లే తాను కవిగా, ఉద్యమ కారుడిగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని భావోద్వేగానికి గురయ్యారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాములు కాలువ, వెస్ట్ బైపాస్ రోడ్డు, జక్కంపూడి రైతులకు అండగా ఉంటా

**ప్లాట్ల యజమానుల వద్ద నుండి భూమిని సేకరించకుండానే ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా.... అక్రమంగా కరెంట్ టవర్ లైన్ లను బలవంతంగా ఏర్పాటు చేస్తున్న కూటమి ప్రభుత్వం**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వెస్ట్ బైపాస్ హైవే కి ఆనుకొని 40 ఎకరాల రైతుల భూమి 200 ప్లాట్లు వెరసి 400 కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ గల భూమిని కూటమి ప్రభుత్వం రైతులకు సమాచారం ఇవ్వకుండా వారి దగ్గర నుండి భూమి సేకరించకుండా నష్టపరిహారం పైసా చెల్లించకుండా బలవంతంగా భూముల్లో పోలీస్ శాఖను అడ్డం పెట్టుకొని అక్రమంగా హై టెన్షన్ లైన్లను ఏర్పాటు చేస్తున్నారు. హై టెన్షన్ లైన్స్ ఏర్పాటు వలన మెగా ఇంజనీరింగ్ కంపెనీ కు మరియు లాంకో పవర్ సుమారు 50 కోట్ల రూపాయలకు పైగా లబ్ధి చేకూర్చేలా నిర్ణయం తీసుకుని రైతుల మరియు ప్లాట్ల యజమానుల జీవితాలను సర్వనాశనం చేస్తున్నారని పోతిన వెంకట మహేష్ ధ్వజమెత్తారుకేవలం పాములు కాలువ వద్ద మరియు జక్కంపూడి వద్ద వెస్ట్ బైపాస్ పై రెండు హై టెన్షన్ లైన్స్ ను మార్చడానికి నాలుగు టవర్ లైన్లు ఏర్పాటు చేస్తే సరిపోతుంది కానీ లాంకో పవర్ కు మెగా ఇంజనీరింగ్ కు లబ్ధి చేకూర్చడానికి 14 పైగా హై టెన్షన్ పోల్చును ఏర్పాటు చేస్తున్నారు.రెండు హై టెన్షన్ లైన్స్ ను మార్చడానికి నాలుగు టవర్లు ఏర్పాటు చేయడానికి ఇద్దరు రైతులు 40 ఎకరాల భూములు గల రైతులను మరియు 200 ప్లాట్ల యజమానులను కాపాడేందుకు స్వచ్ఛందంగా భూమి ఇచ్చేందుకు అంగీకరించన ఇద్దరు రైతులను పరిగణలోకి తీసుకోకుండా బలవంతంగా రైతులను పోలీస్టేషన్లో నిర్బందిస్తూ అక్రమంగా వారి భూములను కాజేసే కుట్ర కూటమి ప్రభుత్వం చేస్తుందని పోతిన ఆరోపించారు. ఇంత అన్యాయం జరుగుతున్న స్థానిక ఎంపీ కేసినేని చిన్ని గాని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గానీ స్పందించడం లేదు. కలెక్టర్ రైతులతో కమిటీ వేసి చర్చిస్తామని హామీ ఇచ్చి రైతులకు న్యాయం చేయడం లేదు. బలవంతంగా అక్రమంగా ఏర్పాటు చేస్తున్న హై టెన్షన్ కరెంట్ వైర్ టవర్ లైన్లో నిర్మాణాన్ని ఆఫ్ చేయాలని కొంతమంది రైతులు హైకోర్టు వారిని ఆశ్రయించి స్టే లు పొంది వున్నారు. హైకోర్టు స్టే ఉన్నప్పటికీ మెగా ఇంజనీరింగ్ కి చెందిన కాంట్రాక్టర్లు పోలీసు శాఖని అడ్డం పెట్టుకొని బలవంతంగా పనులు చేస్తున్నారు. రైతులకు ప్లాట్లు యజమానులకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు న్యాయం చేయాలి రైతులుకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. భూములను బలవంతంగా లాక్కొని లాంకో పవర్కు మరియు మెగా ఇంజనీరింగ్ కు లబ్ధి చేకూర్చే ప్రయత్నాలను విరమించుకోవాలి. తన శక్తి మేర రైతులుకి అండగా నిలబడతాం. వారికి న్యాయం జరిగేందుకు పోరాడుతామని మంగళవారం సంఘటన స్థలానికి చేరుకున్నపోతిన వెంకట మహేష్ హామీ ఇచ్చారు.

# పెద్దబ్బీపురం పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ





**అనుమసముద్రంపేట డిసెంబరు 10 (వార్తాప్రభ)** ఏఎస్పేట మండలంలోని పెద్దబ్బీపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు .పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రామస్తుల సహకారంతో దాతల నుంచి సుమారు ఒకటిన్నర లక్ష విరాళాలుగా సేకరించి గ్రామంలోని పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూరు సురేష్ బాబు తెలిపారు ఈ మేరకు ఎంఈఓ డి సాయి ప్రసాద్ గ్రామస్తులు చేతుల మీదుగా సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి ఎస్ఎంసి చైర్మన్ ఎం ఫణి ధర్ జనసేన నాయకులు వెంకట్రావు ఉపాధ్యాయులు గంగయ్య గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంపర్లపాడులో రెవెన్యూ సదస్సు



**అనుమసముద్రంపేట డిసెంబరు. 10 (వార్తాప్రభ)** మండలంలోని గుంపర్లపాడు గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో తాహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలు రెవిన్యూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు ఈ రెవెన్యూ సదస్సులో మొత్తం 32 అర్జీలు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు అందులో పట్టాదారుపాసు పుస్తకాల కోసం మ్యుటేషన్ ల కోసం వన్ బి అడంగల్ కరెక్షన్స్ ఎఫ్ లైన్ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు అర్జీలను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగారెడ్డి ఆర్ ఐ మస్తాన్ వలీ వీఆర్వో రమణయ్య సర్వేయర్లు అజీజ్ మహేంద్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జెవివి ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగము మానవ హక్కులు అనే అంశంపై క్రాంతి హై స్కూల్ లో సెమినార్ నిర్వహించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వర అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా అఖిలభారత లాయర్ల యూనియన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడినది అన్నారు. ప్రజలు కుల మత, భాష, లింగ, ప్రాంత జాతి, మొదలు తారతమ్యాలు లేకుండా అందరూ సమానమే అని తెలియజేసింది అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సమన్యాయం, సమాన అవకాశాలు లౌకికవాదం మొదలైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, ఆచరించేలా రూపొందించారు అన్నారు. ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు మరియు ఆదేశిక సూత్రాలతో దేశ ప్రజలందరూ ఒకటేనని రాజ్యాంగం చాటి చెప్పిందన్నారు. కార్మిక కర్షక మహిళా ఉద్యమాలు జాతీయ ఉద్యమంలో భాగంగా జరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్, న్యాయవాది ఏ ఎల మందయ్య, న్యాయవాది సి.హెచ్ నాగరాజు, కొండపల్లి జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి ఎస్ కే సర్దార్ సాహెబ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మీకు రక్షణగా మేమున్నాం..! పాఠశాల విద్యార్థులకు పోలీసుల భరోసా

**ప్రమాదాలు జరగకుండా స్కూల్స్ వద్ద గస్తి విద్యార్థినులు, ఉపాధ్యాయినులను రోడ్డు దాటిస్తున్న సేవలందిస్తున్న కానిస్టేబుళ్లు**

**ఇబ్రహీంపట్నం సీఐ కు చంద్రశేఖర్ ప్రశంసలు**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థినులకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారు ఇబ్రహీంపట్నం పోలీసులు.. నేషనల్ హైవే దాటేటప్పుడు ప్రమాదాలు జరగకుండా రక్షణగా నిలుస్తున్నారు. గతంలో ఇక్కడ రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరిగాయి. విద్యార్థినులు, ఒక ఉపాధ్యాయిని తీవ్రంగా గాయపడ్డారు. అప్పట్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసినా వాహనాలు ఢీకొని అవి ధ్వంసమయ్యాయి. ఈ రోడ్డుపై వాహనాలు అతి వేగంగా దూసుకెళ్తున్నాయి. రహదారి దాటాలంటే విద్యార్థినులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు స్కూల్ వేళల్లో కానిస్టేబుళ్లు దగ్గరుండి విద్యార్థినులు, ఉపాధ్యాయినులను రోడ్డు దాటిస్తున్నారు. ట్రాఫిక్ ను నియంత్రిస్తున్నారు. పోలీసుల సేవలను పలువురు అభినందిస్తున్నారు.

# సాంప్రదాయ చీర కట్టులో నిధి



నాగ చైతన్యతో కలిసి సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన నిధి అగర్వాల్ ఆ వెంటనే అఖిల్ సినిమా మిస్టర్ మజ్ను సినిమాలో నటించిన విషయం తెల్సిందే. బ్యాక్ టు బ్యాక్ అక్కినేని బ్రదర్స్‌తో నటించడంతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సొంతం చేసుకోలేక పోయింది. ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా నిధి అగర్వాల్‌కి ఆఫర్లు మాత్రం కంటిన్యూ అవుతూ వచ్చాయి. మిస్టర్ మజ్ను తర్వాత పూరి జగన్నాధ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది.రామ్ కి జోడీగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద ఇస్మార్ట్ శంకర్ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ బిజీ అయ్యింది. తెలుగుతో పాటు తమిళ్‌లోనూ ఈమె నటించే అవకాశాలు సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోలేక పోయినా తాజాగా పవన్ కళ్యాణ్‌కి జోడీగా హరి హర వీరమల్లు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో ఈ అమ్మడు రాజకుమారి పాత్రలో కనిపించబోతుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.సినిమాలతో కాస్త తక్కువ కనిపించినా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా సినిమాలు చేస్తూ కనిపిస్తూ ఉంది. అందంతో ఆకట్టుకోవడంతో పాటు తనకు ఉన్న ఆసక్తితో మోడలింగ్‌లోనూ రాణిస్తూ వస్తోంది. ఏ ఔట్ ఫిట్ ధరించినా భలే అందంగా కనిపించే నిధి అగర్వాల్ తాజాగా సాంప్రదాయబద్ధమైన చీర కట్టులో కనిపించి ప్రతి ఒక్కరిని సర్‌ప్రైజ్ చేసింది. అందమైన పట్టు చీర కట్టులో నిధి అగర్వాల్ ఆకట్టుకుంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. అందంగా ఉన్న నిధి అగర్వాల్‌కి ఆశించిన స్థాయిలో ఆపర్లు రాకపోవడం విచారకరం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం చేస్తున్న హరిహర వీరమల్లు సినిమా విడుదల తర్వాత కచ్చితంగా నిధి అగర్వాల్‌కి మంచి క్రేజ్ దక్కడం ఖాయం. సినిమాల్లో ఇక నుంచి బిజీ బిజీగా ఈ అమ్మడు నటించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా యంగ్ హీరోలు, యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఈమె డేట్ల కోసం ఎదురు చూసే రోజు వస్తుంది అంటూ ఇలాంటి ఫోటోలు షేర్ చేసినప్పుడు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ముందు ముందు నిధి అగర్వాల్ ఇదే అందంతో సోషల్ మీడియాలో సందడి చేస్తే కచ్చితంగా మరిన్ని సినిమాలు, అదీ కాకుండా ప్రముఖ స్టార్స్‌కి జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# 1000 కోట్ల క్లబ్ లో పుష్ప



హైదరాబాద్, డిసెంబర్ 10, రాయలసీమ సమయం ప్రతినిధి : ఇండియా మొత్తం పుష్ప-2 రికార్డుల మోత.. ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.829 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప-2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్‌స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది.అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే మొదటి రోజు, రెండవ రోజు, మూడవ రోజు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా నాలుగు రోజు వసూళ్లలో కూడా రూ. 829 కోట్లు వసూలు చేసి ఇండియా చరిత్రలో ఆల్‌టైమ్ రికార్డు సృష్ఠించింది. కేవలం నాలుగు రోజుల్లోనే రూ.829 కోట్లు వసూలు చేసిన తొలి భారతీయ చిత్రంగా 'పుష్ప-2' ది రూల్ బాక్సాఫీస్‌పై సరికొత్త అధ్యాయాన్ని క్రియేట్ చేసింది. ప్రతి భాషలో సునామీలా దూసుకపోతున్న పుష్ప-2 ముఖ్యంగా బాలీవుడ్‌లో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బాలీవుడ్‌లో నాలుగో రోజు ఒక్క రోజులోనే రూ.86 కోట్లు వసూలు చేసి సరికొత్త సంచలనానికి తెరలేపింది. ఇప్పటి వరకు ఏ హిందీ చిత్రం కూడా సింగిల్ డేలో 86 కోట్ల నెట్‌ను సాధించలేదు.హిందీలో నాలుగు రోజులకు రూ. 291 కోట్లు కలెక్ట్ చేసి, ఇప్పటివరకు ఇంత త్వరగా అంటే కేవలం నాలుగు రోజుల్లోనే 291 కోట్లు కలెక్ట్ చేసిన హిందీ చిత్రంగా నిలిచింది. దీంతో పాటు పలు రికార్డులు కూడా పుష్పరాజ్ కైవసం చేసుకున్నారు. ఒక రికార్డు ప్రకటించే లోపే మరో కొత్త రికార్డును పుష్ప-2 సాధిస్తుండటం యావత్ భారతీయ సినీ పరిశ్రమను సంభ్రమశ్చర్యాలకు గురిచేస్తుంది.

# లక్ష్మీదేవి అనుగ్రహం మీ సొంతం కావాలంటే.. మార్గశిర పౌర్ణమి రోజున ఏమి చేయాలి? ఏమి చేయకూడదో తెలుసా



తిధుల్లో అమావాస్య, పౌర్ణమి తిధులకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. మార్గశిర మాసంలో వచ్చే పౌర్ణమిని కూడా చాలా పవిత్రమైన, ముఖ్యమైన పండుగగా భావిస్తారు. ఈ రోజున శ్రీమహావిష్ణువును పూజిస్తారు. శుభ కార్యాలు కూడా చేస్తారు. అయితే పుణ్యప్రదమైన మార్గశిర పౌర్ణమి రోజున ఏం చేయాలి, ఏం చేయకూడదో తెలుసుకుందాం.హిందూ మతంలో మార్గశిర పౌర్ణిమికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఈ మార్గశిర మాసం కూడా విష్ణువుకు అంకితం చేయబడింది. ఈ మాసంలో వచ్చే పౌర్ణమి దేవతలందరికీ ప్రత్యేకమైన రోజుగా పరిగణించబడుతుంది. ఈ రోజున పూజించడం వల్ల దేవతలందరూ సంతోషిస్తారు. ఈ రోజున ఆచారాల ప్రకారం పూజించడం వల్ల సుఖం, ఐశ్వర్యం, ఆరోగ్యం, మోక్షం లభిస్తాయి.పంచాంగం ప్రకారం మార్గశిర మాసం పౌర్ణమి తిథి డిసెంబర్ 14, శనివారం సాయంత్రం 4:58 గంటలకు ప్రారంభమై డిసెంబర్ 15 ఆదివారం మధ్యాహ్నం 2:31 గంటలకు ముగుస్తుంది. ఉదయ తిథి ప్రకారం పౌర్ణమి తిథి ఉపవాసం డిసెంబర్ 15న ఆచరిస్తారు. డిసెంబర్ 15 న చంద్రోదయం సాయంత్రం 5:14 గంటలకు జరుగుతుంది.స్నానం - పూజ: తెల్లవారుజామున నిద్రలేచి స్నానం చేసి విష్ణువును పూజించండి.ఉపవాసం పాటించండి: ఈ రోజున ఉపవాసం ఉండటం చాలా శుభప్రదంగా పరిగణించబడుతు ంది.సత్యనారాయణ కథ వినండి: సత్యన్నారాయణ కథ వినడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పుణ్యం లభిస్తుంది.రావి చెట్టును పూజించండి: రావి చెట్టును దేవతల నివాసంగా భావిస్తారు. ఈ రోజు రావి చెట్టును పూజించడం వల్ల విశేష ఫలితాలు లభిస్తాయి.గంగాస్నానం: వీలైతే గంగాస్నానం చేసి అవసరమైన వారికి దానం చేయండి.మంత్రాన్ని జపించండి: విష్ణు సహస్రనామం, గాయత్రీ మంత్రం లేదా మీ ఇష్టమైన దేవుడికి సంబంధించిన మంత్రాన్ని జపించండి.కథ వినండి: మార్గశిర పూర్ణిమ కథ వినండి.భజన-కీర్తన చేయండి: భజన-కీర్తన చేయడం వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది. భక్తి భావం పెరుగుతుంది.మార్గశిర పౌర్ణమి రోజున ఏమి చేయకూడదంటే ఈ పనులు చేయవద్దు: అబద్ధాలు చెప్పడం, దొంగతనం చేయడం, ఒకరిని అవమానించడం వంటివి ఈ రోజున చేయకూడదు.కోపం తెచ్చుకోకండి: మనస్సును ప్రశాంతంగా ఉంచుకోండి. కోపానికి దూరంగా ఉ ఒండండి.మాంసాహారానికి దూరంగా ఉండండి: ఈ రోజున మాంసాహారానికి దూరంగా ఉండా లి.ప్రతికూల ఆలోచనలు చేయవద్దు: మీ మనస్సులో సానుకూల ఆలోచనలతో భగవంతుడిని పూజిం చండి.. ప్రతికూల ఆలోచనలు చేయవద్దు. మార్గశిర పౌర్ణమి రోజున దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుంది. జీవితంలో సుఖ సంతోషాలు కలుగుతాయి. మార్గశిర పౌర్ణమి రోజున ఆహారం, బట్టలు, డబ్బు వంటి ఏదైనా దానం చేయవచ్చు. ఈ రోజున చేసే పూజల వల్ల ఇంట్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం పెరుగుతాయి. పాపాలు నశిస్తాయి. అలాగే ఈ రోజున చేసే పూజ చంద్రుడి ఆశీస్సుతో మనస్సును ప్రశాంతపరుస్తుంది. ఆధ్యాత్మిక పురోగతికి దారితీస్తుంది.జీవితంలో సానుకూల శక్తి వస్తుంది. అన్ని కోరికలు నెరవేరుతాయి.

# కేజ్రీవాల్ 'అద్దాల మేడ' వీడియో.. ఖండించిన ఆప్



**దిల్లీ:** మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దేశ రాజధాని దిల్లీలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. తనను తాను సామాన్యుడిగా చెప్పే మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్.. అధికారంలో ఉన్న సమయంలో రూ.కోట్లు ఖర్చుపెట్టి ముఖ్యమంత్రి నివాసానికి మార్పులు చేశారని భాజపా కొంతకాలంగా ఆరోపిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అందుకు సంబంధించి ఓ వీడియో విడుదల చేయడం తాజా వివాదం రాజుకుంది. ప్రజాధనం ఉపయోగించి కేజ్రీవాల్ ఇంద్రభవనాన్ని నిర్మించుకున్నారని భాజపా మండిపడింది. దీన్ని ఆప్ తీవ్రంగా ఖండించింది. అసలేం జరిగిందంటే..?భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ తన 'ఎక్స్' ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న దిల్లీ సీఎం బంగ్లా వీడియో అది. దీన్ని గతంలో అరవింద్ కేజ్రీవాల్‌సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా అభివర్ణించిన భాజపా నేత.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్ నిర్మించుకున్నారని మండిపడ్డారు.ఆ బంగ్లాలో మార్బుల్ గ్రానైట్ లైటింగ్ కోసం రూ. 1.9కోట్లు, ఇతరత్రా సివిల్ వర్క్ కోసం రూ. 1.5కోట్లు, జిమ్, స్పా వంటి వాటి కోసం రూ.35లక్షలు.. ఇలా మొత్తంగా రూ. 3.75కోట్లు ఖర్చు చేసి ఈ భవనాన్ని లగ్జరీగా మార్చుకున్నారని ఆరోపించారు. "కామన్ మ్యాన్ అని చెప్పే కేజ్రీవాల్.. తన పిల్లలపై ప్రమాణం చేసి అబద్ధాలు చెప్పారు. ప్రభుత్వ నివాసం, కారు ఏవీ తీసుకోలేదన్నారు. కానీ, దిల్లీ ప్రజల సొమ్మును ఇలా దోచుకున్నారు" అని భాజపా నేత దుయ్యబట్టారు. ఈ వీడియోపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. భాజపా నిరాధార ఆరోపణలు చేస్తోందని, అసలైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తోందని ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా మండిపడ్డారు. "విద్య, ఆరోగ్య సంస్కరణల గురించి ప్రజలు అడుగుతుంటే.. వారు మాత్రం బంగ్లాల గురించి మాట్లాడుతున్నారు" అని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్ అధికారంలో ఉన్న సమయంలో సీఎం నివాసంలో మరమ్మతుల కోసం రూ.కోట్లు ఖర్చు పెట్టారంటూ భాజపా కొద్ది నెలల క్రితం ఆరోపించింది. దీనిపై ఈ ఏడాది సెప్టెంబరులో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. బంగ్లా నిర్మాణం సమయంలో టెండర్ నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్ కు ఉండవల్లి సంచలన లేఖ... పెద్ద టాస్కే ఇచ్చారా?

**అమరావతి డిసెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ



సీఎం పవన్ కల్యాణ్ కు సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్. ఈ సందర్భంగా తాను ఎంతో కాలంగా చర్చిస్తున్న, పోరాడుతున్న విషయాన్ని ప్రస్థావించారు. ఇందులో భాగంగా... 2014లో విభజన కారణంగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యత పవన్ తీసుకోవాలని లేఖలో కోరారు.అవును... పవన్ కు ఉండవల్లి అరుణ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా... 18-02-2024న రాష్ట్ర విభజన బిల్లుపై ఏ విధమైన చర్చా జరగకుండా.. ఎంతమంది విభజనకు అనుకూలమో, మరెంతమంది వ్యతిరేకమో డివిజన్ ద్వారా తేల్చకుండా తలుపులు మూసేసి రాష్ట్ర విభజన జరిగిందని.. అది మీకు తెలిసిన విషయమే అని ఉండవల్లి మొదలుపెట్టారు.అనంతరం.. ఈ విషయమై తాను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉందని.. ఇప్పటి వరకూ కేంద్రం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదని.. 18-02-2018లో మీచే ఏర్పడిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ.. కేంద్రం నుంచి ఏపీకి రావాల్సిన బకాయిల మొత్తం రూ.74,542 కోట్లుగా లెక్కతేల్చిందని పవన్ కు ఉండవల్లి గుర్తు చేశారు.ఇక, 16-07-2018లో చంద్రబాబుని కలిసినప్పుడు.. సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని నిర్ణయించారని.. కారణాలేవైనప్పటికీ అవి అమలు కాలేదని.. తన వాదనతో చంద్రబాబు ఏకీభవించినా ముందుకురాలేదని పేర్కొన్నారు! ఇక 2022 నవంబర్ లో సుప్రీంకోర్టులో ఓ అనూహ్యమైన ఘటన జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా... కోర్టుకు హాజరైన అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదిస్తూ... ఇన్నేళ్ల తర్వాత ఈ కేసును విచారించడం అంటే తేనెతుట్టును కదిలించడమే అని.. అందువల్ల ఈ కేసును మూసేయాలని కోరారని కోరారని పవన్ కు రాసిన లేఖలో ఉండవల్లి పేర్కొన్నారు.అయితే... 23-02-2023లో ఏపీ ప్రభుత్వం అభిషేక్ సింఘ్వీ చేసిన వాదనతో ఏకీభవించకుండా.. ఏపీకి రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన విభజన వల్ల కలిగిన నష్టాన్ని వివరిస్తూ.. నా వాదనను బలపరుస్తూ కౌంటర్ దాఖలు చేసిందని తెలిపారు. ఇలా ఈ పదేళ్లలో జరిగిన పరిణామాలన్నింటినీ ఉండవల్లి వివరించారు.ఈ సందర్భంగా... "మీరు ఈ విషయమై శ్రద్ధ తీసుకొని.. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, తద్వారా మనకు జరిగిన అన్యాయం విషయమై చర్చకు నోటీసులు ఇప్పించాలని.. సుప్రీంకోర్టులో పెండింగ్ లో పడిపోయిన రాష్ట్ర విభజన అంశాన్ని త్వరితగతిన ఓ కొలిక్కి తీసుకురావాలని కోరుతున్నాను" అంటూ ఉండవల్లి ముగించారు.మరి... ఉండవల్లి రాసిన లేఖ, అందులో ప్రస్థావించిన "ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ" వ్యవహారం.. తర్వాత మౌనం వహించినట్లు కనిపించడం వంటి విషయాలపై పవన్ స్పందిస్తారా లేదా అనేది వేచి చూడాలి!

# అంటార్కిటిక సాహస యాత్ర లో బందరువాసి

● ఉమ్మడి కృష్ణాజిల్లా లో మొట్టమొదటి వ్యక్తి







**మచిలీపట్నం,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ప్రపంచాన్ని చుట్టేయాలని కోరిక. అన్ని దేశాల్లో అడుగుపెట్టాలని ఆశ. ప్రపంచ దేశలలో 52 దేశాలను పర్యటించినా ప్రపంచయాత్ర ఆలోచన మాత్రం మానలేదు,198 దేశాలలో పర్యటించాలని దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా మచిలీపట్నంకు చెందిన యువకుడు. ఇటీవల కాలంలో దక్షిణ ధ్రవం చుట్టూ ముట్టిన అంటార్కిక మంచు ఎడారిలో సాహస యాత్ర చేశాడు. మైనస్ 30 డిగ్రీల వాతావరణం లో ఎముకలు కోరికె చలిలో సైతం స్నానం చేసి ఔర అనిపించుకున్నాడు. మచిలీపట్నం ప్రముఖ వ్యాపారవేత్త సిర్విశెట్టి అంజి బాబు కుమారుడు సిర్విశెట్టి చక్రవర్తి గణేష్ ఇటీవల ప్రపంచ పర్యటన చేసి మచిలీపట్నం చేరుకున్నాడు. ప్రపంచాన్ని చుట్టుముట్టి వచ్చిన యువకుడిని చూసి స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. అతి చిన్న వయసులో 52 దేశాలు పర్యటించి దేశంలోని ప్రముఖ పర్యాటకుల లో ఒక్కరుగా రికార్డును సొంతం చేసుకున్నాడు. చిన్నతనం నుండి ప్రపంచ దేశాలను సందర్శించాలని ,అక్కడ సాంప్రదాయ ,సంస్కృతులను చూడాలని,చూసి ఆయా దేశాలలో ఉన్న సాంస్కృతిని అందరికీ తెలియజేయాలనే బలమైన కోరికతో 52 దేశాలను సందర్శించాడు. ప్రపంచ దేశాలలో ఉన్న ప్రకృతిని ఆస్వాదిస్తూ, మానసిక ఉల్లాసాన్ని పొందాడు. చక్రవర్తి ప్రపంచ యాత్రలో నిర్దిష్టమైన లక్ష్యంతో దృఢమైన సంకల్పంతో ఈ యాత్రను ప్రారంభించాడు.

**కుటుంబ నేపథ్యం..** ప్రపంచవ్యాప్తంగా మిఠాయి, బందరు లడ్డు, హల్వా అందిస్తూ తనకంటూ ప్రత్యేకత చాటుకున్న మచిలీపట్నంలో సుప్రసిద్ధ తాతారావు స్వీట్స్ కు చెందిన సిర్విశెట్టి అంజిబాబు దంపతులకు ఇద్దరు సంతానం. మొదటి కుమారుడు సిర్విశెట్టి చక్రవర్తి గణేష్ అతని బాల్యమంతా మచిలీపట్నం రాజుపేట లో కొనసాగింది. చిన్నతనం నుండి ఏకసంతగ్రహీ గా గుర్తింపు పొందాడు. బాల్యం నుండి చదువులో ముందుండే చక్రవర్తి యుక్త వయసులో తండ్రికి వ్యాపార రంగంలో సహాయపడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఎంటెక్ ఆర్కిటెక్చర్ రంగంలో నిష్ణాన్నితులుగా పేరు పొందాడు. సిర్విశెట్టి అంజిబాబుకు చిన్నతనం నుండి ఇతర దేశాలను సందేశ్శించాలని కోరిక తనలో బలంగా ఉండేది. అయితే వ్యాపార రంగంలో తనకు తీరిక లేకపోవడం తన కోరికను తన కుమారులతో పంచుకుంటూ ఉండేవాడు. తన కుమారుడు గణేష్ చిన్నతనం నుండి ప్రపంచ యాత్ర చేయాలనే కోరిక తన తండ్రి దగ్గర నుండి వచ్చిందని చెప్పుకోవచ్చు. ప్రపంచ యాత్ర చేస్తానని తన కోరికను తండ్రికి వివరించగా ఆ తల్లిదండ్రులు సహకరించి, ప్రోత్సహించి ప్రపంచ యాత్రకు పంపించారు. అలా సిర్విశెట్టి చక్రవర్తి గణేష్ ప్రపంచయాత్ర ప్రస్తానం మొదలయ్యింది.

**ప్రపంచ సాహస యాత్ర..** 'అంటార్కిటికా ప్రాంతం ప్రపంచ ఏడు ఖండాలలో ఐదవ అతి పెద్ద ఖండం. దక్షిణ ధృవాన్ని ఆనుకొని ఉన్న ఈ అంటార్కిక లో నీరు పూర్తిగా గడ్డ కట్టుకున్న ప్రాంతం. ప్రపంచ యాత్రికులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం ఒకింత సాహసమేనని చెప్పవచ్చు. మైనస్ 30 డిగ్రీలలో ఉండే చలి, తీవ్రంగా మంచు తుఫానులు ఈ ప్రాంతంలో భయాన్ని సృష్టిస్తాయి. అయితే ప్రపంచ యాత్రలో చక్రవర్తి వాటినేమి లెక్కచేయకుండా అంటార్కిటికా ప్రాంతంను సందర్శించే అతి కొద్ది మందిలో సిర్విశెట్టి చక్రవర్తి గణేష్ ఒకరు కావటం విశేషం. ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి అంటార్కిటిక కు సాహస యాత్రకు వెళ్లిన మొట్టమొదటి వ్యక్తి కావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం. అంటార్కిటిక సాహస యాత్రకు వెళ్లి వచ్చిన సిర్విశెట్టి చక్రవర్తి గణేష్ తన యాత్రలోని విషయాలను విలేకరులతో పంచుకున్నాడు .ఈ సందర్భంగా అక్కడ ఉన్న విశేషాలు తన మాటల్లో- భూభాగంపై దక్షిణ ధ్రువాన్ని ఆనుకొని ఉన్న అంటార్కిటిక ప్రాంతంను సందర్శించటం తనకు ఎంతో ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. అంటార్కిక ప్రాంతం చేరుకోవడం కష్టంతో కూడుకుందనీ, 130 మంది గల బృందంతో సాహస యాత్ర చేశామని వివరించారు. మూడు రోజుల పాటు డ్రేక్ పాస్ అనే షిప్పులో ఆర్కిటిక్, అట్లాంటిక్ , అంటార్కిటిక్ సముద్రాలపై 1100 కిలోమీటర్లు తమ ప్రయాణం కొనసాగించి అంటార్కిటిక్ మంచు ప్రాంతాన్ని చేరుకున్నామన్నాడు. ఈ ప్రయాణం చాలా వ్యయంతో కూడుకున్నదే కాకుండా అనుక్షణం ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న వాతావరణ పరిస్థితులలో అరిచేతుల ప్రాణాలు పెట్టుకొని భయం భయంగా గడిపాం అన్నాడు. మొత్తం తను ఇప్పటి వరకు ప్రపంచ యాత్రలో 52 దేశాలను సందర్శించనని వాటిలో అత్యంత ఇష్టమైన ప్రదేశం అంటార్కిటిక మంచు ప్రాంతమని అన్నాడు. మానవ సంచారం లేని ఈ ప్రాంతం ప్రకృతి సౌందర్యంతో గొప్పగా అలరిస్తుంది ఈ ప్రాంతాన్ని చూసిన వెంటనే ఎవరికైనా ఆహ్లాదాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నాడు. స్వచ్ఛమైన వాతావరణం కలిగి ఉన్న ఈ ప్రాంతంలో (అన్ టచ్ ప్లేస్) ఎనిమిది గంటలు అంటార్కిటిక ఖండంపై మంచు ప్రాంతంలో నిద్రపోవడం జరిగిందన్నాడు. ఇక్కడ నిద్ర పోవాలంటే ఐదు అడుగుల లోతు గుంత తీసుకొని నిద్రించాలని లేదంటే మంచు తుఫాను వల్ల ప్రాణం పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నాడు. చాలా ఆహ్లాదాన్ని కలిగించే ఈ మంచు ప్రాంతం ప్రపంచ దేశాలలో కెల్లా తనకి ఇష్టమైన ప్రాంతం అని అన్నాడు. ఈ అంటార్కటిక ప్రాంతంలో రకరకాల పాకుడు జాతి చెట్లు, అనేక రకాల పక్షి జాతులు, తిమింగలాలు, సీల్స్ ఈ మంచు ప్రాంతంలో యదేచ్చక సంచరిస్తూ ఉంటాయన్నాడు. సిర్వి శెట్టి చక్రవర్తి గణేష్ ప్రపంచ యాత్రలో నిర్దిష్టమైన లక్ష్యంతో 52 దేశాలు దృఢమైన సంకల్పంతో ప్రపంచ యాత్ర చేశాడు. ఇప్పుడు మరికొన్ని దేశాలను చుట్టి రావటమే లక్ష్యంగా ముందుకు వెళ్ళనున్నాడు. అతని లక్ష్యం నెరవేరాలని కోరుకుందాం.

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి..

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే గాంధీ, కార్పోరేటర్ రాగం నాగేందర్ ఆకస్మిక తనిఖీలు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి,మధ్యాహ్నం భోజనం మెనూ ను పరిశీలించి,విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న మెను వివరాలు,ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వంటశాల లోని,బియ్యాన్ని,సరుకులను నాణ్యతను పరిశీలించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ కు,వంట సిబ్బందికి పీఏసీ చైర్మన్ గాంధీ తెలియజేశారు.విద్యార్థులకు శుచి శుభ్రతతో కూడిన చక్కటి రుచికరమైన భోజనం అందించాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,విద్యార్థులకు మంచి పౌష్టికాహారం తో కూడిన భోజనం తో పాటు మంచి విద్య ను అందించినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ను ఇచ్చినవారం అవుతామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని,మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిఆరోహించాచాలని విద్యార్థులకు పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు యాదగిరి గౌడ్,రవీందర్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ జనసేవదళ్ శిక్షణా శిబిరం ప్రారంభం



**నందిగామ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** మంగళవారం స్థానిక ఓసి క్లబ్ నందు రెడ్ షర్ట్ వాలంటీర్స్ జనసేన సేవాదళ్ శిక్షణ శిబిరాన్ని సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా ఓసి క్లబ్ నందు శిక్షణ శిబిరం ప్రారంభ సూచికగా ధోనెపూడి శంకర్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అయ్యదేవరా కాలేశ్వరరావు ప్రాంగణం వరకు జన సేవాదళ్ సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యమాల పోరాట చరిత్ర గలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జన సేవాదళ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈనెల 26వ తేదీన సిపిఎం పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పాల్గొని పార్టీ విశిష్టత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్ బాబు ,కామ్రేడ్స్ నార్ల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ చుండూరు సుబ్బారావు, నూతలపాటి వెంకటేష్, మురళి,,పృధ్వి, గోవిందరాజులు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# లింగ ఆధారిత హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

● రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల



**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** నేడు ప్రతి ఇంట్లోను మహిళలు లింగ ఆధారిత హింసను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల తెలిపారు. విజయవాడ మారిస్ స్టెల్లా కాలేజ్ ఆడిటోరియం హాల్‌లో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ మహిళా కమిషన్ న్యూఢిల్లీ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ మధ్యాహ్నం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల మాట్లాడుతూ పలు రకాలైన హింసలు మహిళు ఎదుర్కొంటున్నారని అందులో గృహ హింస, లైంగిక హింస, పని ప్రదేశంలో లైంగిక హింస, వరకట్న హింస, కించపర్చే హింస, మహిళల పట్ల క్రూరత్వం, మాన భంగాలు, వరకట్న మరణాలు, మహిళల అక్రమ రవాణా తదితరమైన ఉన్నాయని వాటిని అరికట్టాలన్నారు. దీనిలో భాగంగా సోషల్ మీడియాలో మహిళలను పలు విధాలుగా హింసించటం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో హింసను మహిళలు ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపే విధంగా మరియు చట్టాలు, శిక్షలపై ఈ సదస్సులో అవగాహన కల్పించామన్నారు. లైంగిక హింసకు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదని చట్టాలపై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. హింస ఎదుర్కొనే వారికి మహిళా కమిషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. మహిళా కమిషన్ మెంబర్ బూసి వినిత మాట్లాడుతూ హింసలు, బాల్య వివాహాలు అరికట్టడానికి మహిళలు, విద్యార్థినులు చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని సమస్యలను కొనితెచ్చుకోకూడదని విద్యార్థినులకు సూచించారు.. మహిళా కమిషన్ మెంబర్ రుకియా భేగం మాట్లాడుతూ మహిళలు ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అవసరమైతే సైబర్ విభాగం ఇస్తున్న అత్యవస నెంబర్ 1930 ను ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిందని, వాటిని ఎవ్వరూ ప్రోత్సహించరాదన్నారు. అదేవిధంగా ఆపదలో ఉన్న మహిళలకు 112 ను ఉపయోగించుకోవాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, వైద్య సదుపాయం, కౌన్సిలింగ్ లు వన్ స్టాప్ సెంటర్ల ద్వారా జరుగుతున్నాయన్నారు. మేరిస్ స్టెల్లా కాలేజ్ ప్రిన్సిపాల్ సిస్టర్ జసింతా క్వాడ్రస్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకుని హింసకు గురికాకుండా మానసిక ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. ఏవైనా అనుకోని సమస్యలు వచ్చినప్పుడు వాటిని ధైర్యంగా కాలేజీ విద్యార్థినులు పరిష్కరించుకోవాలన్నారు. కృష్ణా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎన్. ఉష మాట్లాడుతూ మగవారితో సమానంగా హక్కులను అందిపుచ్చుకుని బాలికలు స్వయం శక్తిగా ఎదిగి తమను తాము నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్, సెర్ప్ ప్రతినిధి రాజేశ్వరి, వివిధ ఎన్జీవో ప్రతినిధులు సూయజ్, విద్యా కన్న, వివిధ మహిళా ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

# మన ఎమ్మెల్యే మావయ్య దేవుడు





**విస్సన్నపేట,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఉత్తమ ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పాతికవేల రూపాయలు నగదు బహుమతి నివారణ కళాశాల విద్యార్థులకు లాప్టాప్ లు అందించాలన్న దూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే హై స్కూలు చిన్నారులకు సైకిల్ లు వితరణగా ఇవ్వాలన్న నీకే సాధ్యం దేవుడిచ్చిన మావయ్య అని బాల వాక్కు బ్రహ్మ వాక్కుగా సర్వత్ర వినిపిస్తుంది. ముస్లిం చిన్నారులకు దుస్తులు పంపిణీ చేయడంలో గాని విదేశాలలో ఉన్నత చదువులు చదువుకునే తెలుగింటి ఆడపడుచులకు ఆర్థిక చేయూత అందించే విషయంలో కానీ ఆయనకు ఆయనే సాటి అని ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తుంది. యువత బంగారు భవిష్యత్తు కొరకు అతడే ఒక సైన్యం వలె ఏ నిర్ణయాన్ని ముక్కుసూటిగా తీసుకునే మహోన్నత వ్యక్తిగా తిరువూరు నియోజకవర్గ చరిత్రలో కొలికపూడి శ్రీనివాసరావు అంటే బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిపోవటం ఖాయమని వినిపిస్తుంది. అమరావతి పోరాట విప్లవ యోధుడిగా ప్రపంచవ్యాప్తంగా పరిచయమున్న మరపురాని మధురమైన మరువలేని మాణిక్యంగా వెలుగొందటం ఆయనకే సాటిని పాఠశాల విద్యార్థుల నుండి 100 ప్లస్ వృద్ధుల వరకు చెప్పుకోవటం తిరువూరు నియోజకవర్గం నకే గర్వకారణం అని కొసమెరుపుగా చెప్పవచ్చు

# జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో స్వర్ణ పథకం సాధించిన పోలవరపు అన్విత



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖులు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ , శ్రీదేవి ల మనుమరాలు పోలవరపు అన్విత జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పథకం సాధించింది. తమిళనాడు రాష్ట్రం లోని కోయంబత్తూరు లో జరిగిన అండర్ 11 పాల్గొని ఇన్ లైన్ హాకీకేడేట్స్ ఆధ్వర్యంలో 62 వ జాతీయ స్కేటింగ్ పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ తరపున అన్విత పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించింది.. తల్లి దండ్రులు డాక్టర్ వీరమాచినేని స్వరాజ్యం, డాక్టర్ పోలవరపు కళ్యాణ చక్రధర్ విజయవాడలో ప్రాక్టీస్ చేస్తున్నారు. అన్విత విజయవాడ లోనలంద విధ్యానికేతన్ లో 5 వ తరగతి చదువుతోంది. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా అన్విత గ్రాండ్ ఫాదర్, గ్రాండ్ మదర్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి లను పలువురు అభినందిస్తున్నారు.

# సాంకేతిక అభివృద్ధికి నేటి నూతన ఆవిష్కరణలే దోహదం..

● యువతలో ఆలోచన శక్తిని పెంచేందుకు పాలిటెక్ ఫెస్ట్..

● యం ఎల్ సి పి. అశోక్ బాబు.



**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** నేటి యువతలో ఆలోచన శక్తి ద్వారా రూపొందించిన ఆవిష్కరణలో భవిష్యత్‌లో సాంకేతిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని యం ఎల్ సి పి. అశోక్ బాబు అన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న రీజనల్ పాలిటెక్ ఫెస్ట్-2024ను మంగళవారం శాసన మండలి సభ్యులు పి. అశోక్ బాబు సందర్శించి ఆవిష్కరణలను రూపొందించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అశోక్ బాబు మట్లాడుతూ కళాశాల స్థాయిలోనే విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సరి కొత్త ఆలోచనలకు కార్యరూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం అభినందనీయమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన 15 పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన సుమారు 125 ఆవిష్కరణలను ప్రదర్శించడం గర్వకారణం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక పరిజ్ఞానానికి అధిక ప్రాధ్యానత ఇస్తున్నారన్నారు. స్కిల్ డవలంప్‌మెంట్, సీడ్‌యాప్, యంఎస్‌యంఇ కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశలు కాల్పించాలని ఆలోచన చేస్తున్నాయన్నారు. స్కిల్ డవలంప్‌మెంట్ ద్వారా యువతలో సాంకేతిక పరిజ్ఞానం పై శిక్షణ అధించి పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిరోద్యగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యం కాగా అందులో 50 శాతం సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన ఉద్యోగాలు ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యువత సాంకేతిక పరిజ్ఞానం పై మరింత ఆశక్తి పెంచుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. రియల్‌ట్కెమ్ టెక్నాలజీస్‌కు సంబంధించి ప్రాక్టికల్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి, వివిధ విభాగాధిపతులు సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ యం. మధుసుదన్‌రావు వివిధ విభాగాధిపతులు కె.విజయ భాస్కర్, బి. భీమా నాయక్, యం నాగరాజు, ఎ. శివప్రసాద్, టి. కొండరెడ్డి ,బి. శ్కెలజా, బి. శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణా,ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్, బోదన బోదనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు" అనే కార్యక్రమం పై శిక్షణ తరగతులు



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు మండల పరిషత్తు కార్యాలయంలోఎంపిపి మార్కాపూడి. గాంధీ. అధ్యక్ష తన సచివాలయాల సిబ్బంది కీ మరియు గౌరవ సర్పంచులు, కార్యదర్శులు.మరియు మండల స్థాయి అధికారులకు మంగళవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యలు అనే కార్యక్రమము పై శిక్షణ తరగతులు నిర్వహించడమైనది.ముందుగా డాక్టర్. బి ఆర్. అంబేద్కర్. మహాత్మా గాంధీ చిత్ర పెట్టాలకు పూల మాలలు వేసి నివాళ్లులు అర్పించి న్నారు. అనంతరం కార్యక్రమం ప్రారంభించిన్నారు. ఈ కార్యక్రమంలో షష్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ గురించి తెలియజేసి ఆ విధంగా అన్ని గోల్స్ గ్రామస్థాయి లెవెల్ లో పూర్తి చేయుటకు అందరూ సచివాలయ సిబ్బంది పనిచేస్తారని ఎంపీపీ. గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీను.ఈ ఓ.ఆర్ డి కె.వి సుబ్బారావు వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో హాజరైనారు.ఈ శిక్షణ తరగతులు కార్యక్రమం బుధవారం కూడా జరుగుతుందని ఎంపిపి మార్క పూడి. గాంధీ తెలిపారు...

# ఎస్ ఎన్ పాలెం రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఢిల్లీరావు ఐఎఎస్



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం శేరి నరసన్నపాలెం గ్రామంలో సోమ వారం వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు ఐఎఎస్ రైతు సేవా కేంద్రం ద్వారా జరిగే ధాన్యం కొనుగోలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రం లో ఉన్న గోడౌన్ ను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు రికార్డ్ చేస్తున్నది లేనిది పరిశీలించారు. సాగు విస్తీర్ణం రైతుల వివరాలు అధికా రులను తెలుసుకున్నారు.ఈ కార్యక్ర మంలో గన్నవరం డివిజన్ సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు ఎం. సునీల్, బాపులపాడు మండల వ్యవసాయ శాఖ అధికారిణి జొన్నలగడ్డ భవానీ, ఎస్ ఎన్ పాలెం గ్రామ సర్పంచ్ అడపా అంజిబాబు , వి ఎ ఏ, వి. పూ ర్ణ చంద్రరావు, రైస్ మిల్లర్లు పొట్లూరి రాము, గద్దె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో క్రిస్మస్ కానుక అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.. వరలక్ష్మి నగర్, రాణి గారి తోట కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం పూర్తి చేశామన్నారు.. పెద్దపెద్ద కళ్యాణ మండపాల్లో పెళ్లిళ్ల తదితర కార్యక్రమాలు జరుపుకున్నట్టుగానే కమ్యూనిటీ హాల్స్ లో కూడా అంత సంతోషంగా జరిగేలా ఏసి తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు.. రాబోయే కాలంలో మంత్రి చొరవతో ఎస్సీ నిరుద్యోగ యువతకు లోన్లు, రుణాలు, వ్యాపారులు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తామన్నారు.. తూర్పు నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరలోనే పూర్తి చేస్తామాన్నారు.. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు కూడా అందిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, కార్పొరేటర్ దేవినేని అపర్ణ, డివిజన్ నాయకులు సంజయ్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు..

# యువ ప్రతిభా కృష్ణా తరంగం

● విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ప్రారంభమైన కృష్ణా తరంగ్-2024 ● యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష ● సుస్థిర ఉపాధి అవకాశాలకు వీలుకల్పించేలా నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ● ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర



**విజయవాడ, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** యువతీ యువకుల ఆనందోత్సాహాల తరంగాల మధ్య కృష్ణా విశ్వవిద్యాలయ కృష్ణా తరంగ్ – 2024 అంతర కళాశాలల యువజనోత్సవం మంగళవారం విజయ వాడ, కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల (కేబీఎన్)లో ప్రారంభమయ్యాయి. ఈ నెల 12వ తేదీ వరకు జరిగే అంతర కళాశాలల యువజనోత్సవ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువతలోని ప్రతిభాపాటవాలను వెలికితీసి ప్రోత్సహించేందుకు కృష్ణా విశ్వవిద్యాలయం ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ ఉత్సవాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలోనే స్కిల్ సెన్సస్‌కు శ్రీకారంచుట్టడం జరిగిందని.. యువతలోని నైపుణ్యాలు ఏంటనేవి నమోదు చేసి.. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సుస్థిర ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు తగిన నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాల నైపుణ్యాలను కూడా పెంపొందించే ందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. స్వర్ణాంధ్ర ఏ 2047పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని.. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాలన్న తపనతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల గతంలో ఎప్పుడూ ఎక్కడాలేని విధంగా ఒకేరోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి మేధస్సు మరింత ఇనుమడించేలా, మరింత గుర్తింపు వచ్చేలా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత ఓ మంచి లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషిచేయాలని మంత్రి కొల్లురవీంద్ర సూచించారు. కార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ఇన్‌ఛార్జ్) ఆర్.శ్రీనివాసరావు, రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ కె.శోభన్‌బాబు, కృష్ణా తరంగ్ కన్వీనర్ డా. ఎం.కోటేశ్వరరావు, కేబీఎన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ డా. జి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చే స్వర్ణాంధ్ర @ 2047కి శ్రీకారం..

● ఇందిరా గాంధీ స్టేడియం వేదికగా స్వర్ణాంధ్ర @ 2047 ప్రారంభ కార్యక్రమం..
● కార్యక్రమానికి సుమారు 25 వేల మంది ప్రజలు హాజరు. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ





**విజయవాడ, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఇందిరా గాంధీ స్టేడియం వేదికగా ఈనెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు చే స్వర్ణాంధ్ర ఏ 2047 కి శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సభకు సుమారు 25వేల మంది ప్రజలు హాజరు కానున్నారని ఇందుకు సంబంధించిన జిల్లా అధికారులు సమన్వయంతో కృషి చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈనెల 13వ తేదీన ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించనున్నస్వర్ణాంధ్ర ఏ 2047 కార్యక్రమం ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయం వీడియోకాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, డిసిపిలతో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర ఏ 2047 కార్యక్రమానికి ఈనెల 13వ తేదీన ఇందిరా గాంధీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టనున్నారన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి సుమారు 25 వేల మంది ప్రజలు విద్యార్థిని విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. కార్యక్రమం విజయవంతం చేసేలా జిల్లా స్థాయి అధికారులు వారికి అప్పగించిన భాధ్యతలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం 500 బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ట్రాన్స్‌పోర్టు ఏపిఆర్‌డిటి అధికారులు వాహనాల సమీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. వేదిక బారిగేట్ల నిర్మాణం పనులను ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, బందోబస్త్ ఏర్పాట్లు చేసేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 కార్యక్రమానికి సంబంధించి 10 థీమ్‌ల పై ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకు అవసరమైన స్టాల్స్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరా గాంధీ స్టేడియం వాహనాల పార్కింగ్ ఏరియాలలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి పారిశుద్ధ్యపనులు నిర్వహించడంతో పాటు త్రాగునీటి సరఫరా చేసేలా మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వేదిక స్టాల్స్ అలంకరణ పర్యవేక్షణ జిల్లా ఉద్యాన అధికారి చేపట్టాలని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా, మున్సిపల్ కమీషనర్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారని ఏర్పాట్లపై ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుని స్వర్ణాంధ్ర ఏ 2047 విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ నిధి మీనా, మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యానచంద్ర, డిసిపి గౌతమి శాలిని, డిఆర్‌వో లక్ష్మీ నరసింహం, ఆర్‌డివో చ్చైతన్య, ఐసిడిఎస్ పిడి ఉమాదేవి, డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని, జిల్లా ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, డిఇవో యు.వి. సుబ్బారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ఎస్.వి. సాగర్, డిసివో శ్రీనివాసరెడ్డి, ఆర్యోగ్యశ్రీ కో%-%ఆర్డినేటర్ జె. సుమన్, జిల్లా పౌర సరఫరాల అధికారి టి. సతీష్, సిపివో వై.శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయకుమారి ఉన్నారు.

# ఘనంగా జరిగిన సీనియర్ టిడిపి నాయకుడు పిన్నమనేని బాబ్జి పుట్టినరోజు వేడుకలు..

● బాబ్జికు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన.. అభిమానులు.. కూటమి నాయకులు.. పట్టణ ప్రముఖులు.. సామాజికవేత్తలు
● నమ్ముకున్న వారి కోసం ప్రాణం పెడుతూ... సిద్ధాంతాలతో రాజకీయాలు చేసే గొప్ప నాయకుడు బాబ్జి : కూటమి నాయకులు







**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** సీనియర్ టిడిపి నాయకుడు పిన్నమనేని బాబ్జి పుట్టినరోజు వేడుకలు బాబ్జి యువసేన అధ్యక్షుడు పైడిముక్కల వంశీ మరియు అభిమానుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. స్థానిక భాస్కర్ థియేటర్ ప్రాంగణంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పలువురు కూటమి నాయకులు.. పట్టణ ప్రముఖులు.. పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని బాబ్జికు శాలువాలు, జ్ఞాపికలు, పుష్పగుచ్చాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ ను బాబ్జి కట్ చేశారు. అనంతరం పిన్నమనేని బాబ్జి పుట్టినరోజు సందర్భంగా ముద్రించిన ప్రత్యేక క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ప్రజలకు సేవలు చెయ్యడంలో పిన్నమనేని కుటుంబం ఎప్పుడూ ముందే ఉంటుందని, లక్షలాది రూపాయలతో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాబ్జి ఆదర్శప్రాయుడని జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ కొనియాడారు. నేటి సమకాలీన రాజకీయాల్లో గాంధేయ వాదంతో పిన్నమనేని కుటుంబ వారసత్వాన్ని బాబ్జి విజయవంతంగా కొనసాగిస్తు, జనసేన పట్టణ కార్యదర్శి సాయన రాజేష్ అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన టిడిపి కోసం నిరంతరం కష్ట పడే నాయకుడు బాబ్జీ అని సీనియర్ టిడిపి నాయకుడు పంద్రాజు సాంబయ్య కొనియాడారు. నమ్ముకున్న వారికోసం ప్రాణం పెట్టి, వారికి భరోసా కల్పించే గొప్ప నాయకుడు బాబ్జి అన్నారు. పిన్నమనేని కుటుంబ వారసుడిగా విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ, నిరంతరం ప్రజల మంచి కోసం బాబ్జి చేస్తున్న సేవలు ఎనలేనివని గుడివాడ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం )కొనియాడారు. భగవంతుని ఆశీస్సులతో బాబ్జి మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. బాబ్జి పుట్టినరోజు వేడుకల్లో అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాటూరి రంగనాథ్, మాజీ కౌన్సిలర్లు తంగిరాల, మల్లిపూడి చక్రవర్తి, టిడిపి మరియు జనసేన నాయకులు గుత్తా చంటి, మజ్జి శ్రీనివాసరావు, ఇంటూరి గజేంద్ర, కంచర్ల సుధాకర్, సయ్యద్ జబీన్, శ్రీనివాస రావు, గుండు వెంకట్రావు, నాగూర్ భాషా, లంకపల్లి పురుషోత్తం, లంకపల్లి రాజా, బెల్లివాడ పవన్, సాయికృష్ణ, పాలడుగు ధర్మపాల్, దారం కొండ, దాసరి మహేష్, మత్తి శ్రీకాంత్, పట్టణ ప్రముఖులు ఎస్.ఎం. ఆలీ, సయ్యద్ గఫార్, దండమూడి సీతారామస్వామి, శాయన గాంధీ, సామాజిక వేత్త డాక్టర్ ఆర్కే, పలువురు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో బాబ్జి అభిమానులు, పలు స్వచ్ఛంద సామాజిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు.







# పోలీస్ సిబ్బంది ఉచిత బస్సు పాసులు జారీ చేయండి

● రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిసిన ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ ఆఫీసర్స్ అసిసియేషన్ సభ్యులు ● స్మార్ట్ ఐడెంటి కార్డులు ఇవ్వాలని మంత్రికి అభ్యర్థన
● సానుకూలంగా స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి.



**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** పోలీస్ సిబ్బంది విధులను నిర్వర్తించే సమయంలో ముఖ్యంగా స్టేషన్ నుండి బయటకు వెళ్లే సమయంలో చాలా అసౌకర్యం ఎదుర్కొంటున్నామని, సాధారణంగా అధికారిక విధుల్లో ఉన్న సిబ్బంది ప్రయాణించేటప్పుడు ఆర్టీసీ బస్సుల్లో జిల్లాల వారీగా ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని, ఇందులో భాగంగానే స్మార్ట్ ఐడెంటి కార్డులు ఇవ్వాలని, విజయవాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు మరియు సంఘ సభ్యులు, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత సమస్యను సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జానకుల శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ మస్తాన్ ఖాన్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' కార్యక్రమాన్ని కొనసాగిస్తాం: భట్టివిక్రమార్క స్పష్టీకరణ

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ప్రజావాణిపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది, ప్రజల అవసరాలు తీర్చాలనేది తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజల కోసమే ఉన్నామనే భావనను వారిలో అధికారులు కల్పించాలని సూచించారు. రాజ్యాంగ పీఠికలోని లక్ష్యాలను ప్రజలకు అందించాలని ప్రయత్నిస్తున్నామన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీల లెక్కింపు..



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గుడివాడ పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు భక్తులచే సమర్పించబడిన కానుకలు హుండీలను దేవదాయశాఖ అధికారులు మరియు కార్యనిర్వహ ణాధికారి మరియు భక్తుల సమక్షంలో తెరిచి లెక్కించగా సుమారు మూడు నెలల కాలమునకు అక్షరాల 3,65,953/-మూడు లక్షల 65 వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయలు నగదు సొమ్ము వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు. శ్రీ స్వామివారికి స్థిర చర ఆస్తులు ఏమీ లేవని కేవలం భక్తుల సమర్పించే కానుకలో హుండీలపై అత్యంత వైభవముగా విరాజిల్లుచున్నదని సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీదారు వి. సుధాకర్ మరియు ఆండాల్ గోస్ట్ సభ్యులు, భజన సమాజం వారు అర్చక స్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖోఖో లో ఏ.ఎన్.ఆర్. విద్యార్థులకు ప్రథమ స్థానం



**గుడివాడ, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళల ఖో ఖో విజేత ఏఎన్ఆర్ కళాశాల జట్టు కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాల మహిళల కోకో పోటీలు శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో నిర్వహించగా ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు జట్టు మొదటి స్థానం సాధించారని టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనబరిచిన టి .బాలదుర్గ థర్డ్ బిఎస్సి కంప్యూటర్ సైన్స్ కే .అనూష సెకండ్ బికాం జనరల్ కే .చైతన్య ఫస్ట్ బిఏ ఎం . దుర్గాభవాని థర్డ్ బీకాం జనరల్ కాలికట్ యూనివర్సిటీలో జరుగు సౌత్ జోన్ ఖో ఖో పోటీలకు కృష్ణ యూనివర్సిటీ తరపున పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జె .ఎస్ .కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఎల్ .ఆర్. కే ప్రసాద్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. ఎస్ . అప్పారావు కళాశాల కోశాధికారి పర్వతలేని కృష్ణ ప్రసాద్ మరియు వైస్ ప్రిన్సిపల్ బి. ఎస్. ఎస్. పద్మజ మరియు ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి విద్యార్థులను అభినందించారు

# పెయింటింగ్ వర్కర్ సురేష్ కు న్యాయం చేయాలి..




**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** పెయింటింగ్ వర్కర్ పామర్తి సురేష్ కు న్యాయం చేయాలనీ కోరుతూ గుడివాడ భవన నిర్మాణ కార్మికులు డిమాండ్ చేశారు. పామర్తి సురేష్ పెయింటింగ్ వర్కర్ గుడివాడ కొత్త బైపాస్ రోడ్ లో బిల్డింగ్ పెయింటింగ్ వేస్తూ ఉండంగా పైన నుండి కింద పడి నడుములు విరిగింది.. ఇంటి యజమానులు ఎంతవరకి కూడా స్పందించిన పరిస్థితి ఉంది ఇప్పటికీ పామర్తి సురేష్ కి వైద్యం ఖర్చులు 2లక్షల వరకు ఖర్చు అవడం జరిగింది ఇప్పటి వరకు యజమానులు ఏమాత్రం స్పందించలేదు. ఇప్పటికైనా స్పందించి సురేష్ కు న్యాయం చేయాలని గుడివాడ భవన నిర్మాణ కార్మికులు ఇంటి యజమాను న్యాయం చేయాలని కోరుతున్నాము లేని పక్షంలో కార్మికులు అందరినీ కలుపుకొని భవనం ముందు ఆందోళన చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గుడివాడ సిఐటియు అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రేపాని కొండ, పామర్తి హరీష్, వెంకటేష్, పెయింటింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు భగవద్గీత గ్రంథాలు..



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా జాజుల మునీంద్ర సహకారంతో గుడివాడ ఓల్డ్ టౌన్ 2 మున్సిపల్ ప్రాథమిక పాఠ శాల లోని విద్యార్థినీ విద్యార్థులకు భగవ ద్గీత గ్రంథాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. జాస్మిన్ మాట్లాడుతూ భగవద్గీత ప్రపంచంలోనే పవిత్రమైన గ్రంథం గా భావిస్తారు. ఈ భగవద్గీత గ్రంధాన్ని చిన్నారులు చదవడం వల్ల జ్ఞానం విజ్ఞానం పెరుగుతుంది. చిన్న వయసు నుండి భగవద్గీతను చదవడం వల్ల జీవితంలో మంచి క్రమశిక్షణ అలవర్చుకుని సన్మార్గం లో నడుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కేసంశెట్టి అజయ్ కుమార్( ఎల్.ఐ.సి. ఏజెంట్), బొగ్గరపు తిరుపతయ్య, కట్టా శ్రీనివాసరావు, కంతేటి హరిబాబు, జాజుల తాతారావు, మహిళా కానిస్టేబుల్స్ స్వాతి, అనూష లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో వండర్ కిడ్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఇటీవల గుంటూరులో శిటో ర్యూకాయ్ ఇంటర్నేషనల్ కరాటే డో అకాడమి సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో వండర్ కిడ్స్ ఇఎమ్ స్కూల్ విద్యార్థులు అద్భుత విజయాలను సొంతం చేసుకున్నట్లు వండర్ కిడ్స్ ఇఎమ్ స్కూల్ కరస్పాండెంట్, సెక్రటరీ వై. విష్ణుచైతన్య, ప్రిన్సిపల్ వై.ఎన్‌వి కృష్ణకుమారి, పి.చంద్రశే ఖర్, ఇన్‌చార్జి స్వప్న, శ్రీనివాసరావులు తెలిపారు. మంగళ వారం కరాటే పోటిలలో మిషా స్వర్ణపతం, ప్రియంశ్ జైన్ కాంస్య, చోష్య కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా వై విష్ణుచైతన్య మాట్లాడుతూ మా విద్యార్థులు స్కూల్ ప్రతిష్టను మరింత పెంచుత్తు కరాటే పోటిలలో జాతీయస్థాయి అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దస్తావేజులు పోయినవి

విజయవాడ అర్బన్, హనుమాన్‌పేట, మల్లిఖార్జునరావు వీధి, డోరు నెం.14-14-30రు కాపురస్తుడు తెన్నేటి వెంకట అనంత సుబ్రహ్మణ్యశర్మ గారి కుమారుడు తెన్నేటి వెంకట దుర్గా శశిశేఖర్ అను నేను నా పేరిట విజయవాడ జిల్లారిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, దస్తావేజు నెం.1131/1945 మరియు 1687/1951రుగా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులు కలిగిన ఫైల్‌ను దస్తావేజు లేఖరి వద్దకు తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజులు జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడ కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, నదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయు చున్నాను.

సెల్ నెం.9849606747

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188